నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
శనివారం | 20 జులై 2024 | www.navatelangana.com

నామకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ



నవతెలంగాణ-జహీరాబాద్

న్యాల్‌కల్ మండలం చీకుర్తి గ్రామానికి చెందిన నాగ్వార్ అనిల్ రెడ్డి మనవరాలి నామకరణోత్సవం, డోలారోహణ కార్యక్రమం జహీరాబాద్ పట్టణంలోని రంజోల్‌లో శుక్రవారం జరిగింది. ఈ కార్యమాలకు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తంతో కలిసి ఎంపీ సురేష్ షెట్కార్ పాల్గొన్నారు. చిన్నారికి నామకరణంతో పాటు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, మాణిక్, భూమ్‌రెడ్డి, మల్లికార్జున్, సంగారెడ్డి, నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

8వ రోజుకు చేరిన రైతుల రిలే నిరాహార దీక్ష



నవతెలంగాణ-నర్సాపూర్

కొండ పోచమ్మ కాలువ నిర్మాణం చేపట్టొద్దని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కొండపోచమ్మ భూ నిర్వాసితులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా శుక్రవారం శివంపేట మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన రైతులు, నర్సాపూర్ మండలం పెద్ద చింతకుంట, లింగాపూర్, బ్రాహ్మణపల్లి, చిన్నచింతకుంట గ్రామాలకు చెందిన రైతులు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా కొండపోచమ్మ కాలువ వద్దు సెమీ అర్బన్ ముద్దు అని నినాదాలు చేస్తూ దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల రైతులు నరసింహారెడ్డి, మహేష్ గౌడ్, అంజా గౌడ్, కృష్ణ గౌడ్, పోచయ్య, అంజయ్య, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

కాజిపల్లి కాలుష్యంపై నేడు ప్రజా దర్బార్

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని కాజిపల్లి గ్రామంలో ఏండ్ల తరబడిగా చోటు చేసుకున్న కాలుష్య సమస్యపై జేఏసీ ఆధ్వర్యంలో నేడు(శనివారం) ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు కాజిపల్లి కాలుష్య నివారణ పోరాట సమితి జేఏసీ దండే రమాకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మెదక్ బీజేపీ ఎం పీ రఘునందన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. కాజిపల్లి, గడ్డపో తారం, గండిగూడెం, కిష్టయ్యపల్లి, అలీనగర్ ప్రాంతాల పాలిట కాలుష్యం పెనుశా పంగా మారిందని, కాజిపల్లిలో తాగునీటి కష్టాలు అంశాలపై ఈ కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమస్య పరిష్కారానికి ప్రజలు, యువత రాజకీయపక్షాల నేతలు అందరూ స్వచ్ఛందంగా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం ప్రాంతంలో నేటి(శనివారం) మధ్యాహ్నం 12 గంటల నుండి 1:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కెవి సబ్ స్టేషన్ మరమ్మతులు మరియు చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం సందర్భంగా నేడు రామచంద్రాపురం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. కాబట్టి వినియోగదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సహకరించాలని కోరారు.

ఎస్ఐ రాజశేఖర్‌కు సన్మానం



నవతెలంగాణ-మనూర్

మనూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొండిరావు దింగబర్‌రెడ్డి, బ్రహ్మానందారెడ్డిలు శుక్రవారం పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలంలో శాంతి భద్రతలు, గంజాయి సాగు అక్రమ రవాణా, జూదం వంటి పలు అంశాలు గురించి చర్చించారు. కాగా ప్రతీ ఒక్కరు చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఎసఐ సూచించారు. ఈ కార్యక్రమంలో యువ కాంగ్రెస్ నాయకులు బీరదర్ దత్తు, సిద్ధారెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, శివాజీ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట ఇచ్చి.. అమలు చేసి



నవతెలంగాణ-న్యాల్‌కల్

రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో మాట ఇచ్చి.. ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీని అమలు చేసిన ఘనట కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందని రేజింతల్ మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు నల్లవల్లి మల్లిక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు రుణమాఫీ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ రేజింతల్, రామతీర్థం గ్రామాల్లో శుక్రవారం సంబురాలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టా పాస్ పుస్తకం ఉన్న రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15లోపు తప్పకుండా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తిరుపతి రెడ్డి, మల్‌రెడ్డి, సిరాజొద్దీన్, శేఖర్, విట్టల్, రామతీర్థం సందీప్, దత్తు, మాణిక్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ పట్ల హర్షం



నవతెలంగాణ-మనూర్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ పట్ల పలు వురు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఓ సమావేశంలో రైతులు బీరదర్ దత్తు, జగన్నాథ్, నారాయణ మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ పంట పెట్టుబడులకు ఈ నిర్ణయం ఉపయోగకరంగా ఉందన్నారు. ఆగస్ట్ 15లోపు 2 లక్షల రుణమాఫీ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి మండలికి, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్‌రెడ్డి, ఎంపీ సురేష్ శెట్కార్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశెట్టి షర్నప్ప, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను అడ్డుకోవడం సరికాదు

నవతెలంగాణ-జోగిపేట

బాధిత కుటుంబాలను పరామ ర్శించడానికి వెళ్తున్న వైఎస్ జగన్‌ను అడ్డుకోవడం సరికాదని తెలంగాణ మాజీ వైఎస్ఆర్‌సీపీ ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన జోగిపే టలో మాట్లాడుతూ..వైఎస్ఆర్సీపి నాయకులపై టీడీపీకి చెందిన వారు దాడు లు చేయగా.. వారిని పరామర్శించడానికి వెళ్లిన వైఎస్ జగన్ను అడుగడుగునా కట్టడి చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టన్నారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు.

ఆరు గ్యారెంటీల అమలే కాంగ్రెస్ ధ్యేయం



నవతెలంగాణ-పుల్కల్

ఎన్నికల్లో సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను నెరవేర్చడమే తమ పార్టీ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయినీ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకా రం.. విడతల వారీగా ఆగస్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీని అమలు చేసి తీరుతుందన్నారు. గృహలక్ష్మి పథకాన్ని కూడా అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయన్నారు. కాబట్టి ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావొద్దన్నారు.

సిద్దిపేట జిల్లా వాసికి డాక్టరేట్



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం పంతులు తండాకు చెందిన నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించిన కరంటోతు మోతిలాల్ నాయక్ గ్లోబల్ యూనివర్సిటీ ఢిల్లీ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. అనాలసిస్ ఆఫ్ ఫ్లెక్సిబుల్ ఫిక్చర్ సెటప్ అండ్ ఆప్టిమైజేషన్ బిఫోర్ మిల్లింగ్ ఆపరేషన్ అనే అంశంపై విజయవంతంగా పీహెచ్ డీ పూర్తిచేసిన సందర్భంగా ఢిల్లీలోని గ్లోబల్ యూనివర్సిటీ ప్రముఖ విశ్వవిద్యాలయిం నుంచి మెకానికల్ ఇంజనిరింగ్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. ఈ సందర్భంగా తమ తండావాసి అయిన మోతిలాల్ తండా నుంచి మొట్ట మొదటిగా డాక్టరేట్ పట్టా పొందడం పట్ల వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు.

రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్

రైతు డిక్లరేషన్ వరంగల్ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బాంధవుడయ్యాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రజాహిత ఫౌండేషన్ అధ్యక్షులు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలుగా పనిచేస్తూ వారి ఆర్థిక ఎదుగుదలకు ప్రోత్సాహం కల్పిస్తుందన్నారు.లక్ష రూపాయల రుణమాఫీ చేయడంతో రైతులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రైతు కళ్ళల్లో ఆనందం చూడటమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. రుణమాఫీ పొందిన రైతులందరూ బ్యాంకులకు వెళ్లి నూతన రుణాలు తీసుకోవాలని సూచించారు.

ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

- వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఫీవర్ సర్వే చేపట్టాలి
- వ్యాధులు ప్రభలే ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలందించాలి
- మండల ప్రత్యేక అధికారులు సంక్షేమ హాస్టళ్లు తనిఖీ చేయాలి
- ఆహార పదార్థాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు తనిఖీ చేయాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ (సీతక్క)





వతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాల్లో ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ (సీతక్క) ఆదేశించారు. అన్ని జిల్లాల డిఎల్‌పిఓలు, డిపిఓలతో శుక్రవారం హైదరాబాదు నుంచి పంచాయతీరాజ్ సెక్రెటరీ లోకేష్ కుమార్, సంబంధిత ఇతర శాఖల అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ మంత్రి సీతక్క మాట్లాడారు. స్వచ్ఛదనం- పచ్చదనం అనే నినాదంతో గ్రామాలు పట్టణాలు పారిశుద్ధ్యం వెల్లివిరవాలని, ఇందుకుగాను సంబంధిత పంచాయతీ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉంటూ ప్రజారోగ్యరక్షనే లక్ష్యంగా గ్రామాలు పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు పర్యటించి రోజు వారి కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా పైప్ లైన్ లీకేజీలను అరికట్టి తద్వారా త్రాగునీరును శుద్ధి చేసి ప్రజలకు అందించాలన్నారు ఫ్రైడే డ్రైడే తప్పనిసరిగా పాటించాలని, దోమలు లార్వాలు వృద్ధి చెందకుండా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు ఆశ పంచాయతీ సెక్రెటరీ ఇంటింటికి వెళ్లి గ్రామాలలో ఎవరైనా జ్వరాల బారిన పడినట్లయితే వారిని గుర్తించి దానికనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు అన్ని జిల్లాల్లో పంచాయతీ కార్యాలయాల్లో ఫాగింగ్ మిషన్లు అందుబాటులో ఉంచుకోవాలని సరిపడా బ్లీచింగ్ పౌడర్ ఆయిల్ బాల్స్ పెట్టుకోవాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మండల గ్రామ జిల్లాస్థాయి రివ్యూ సమావేశాల ద్వారా ఇట్టి విషయాలు చర్చించుకోవాలన్నారు సీజనల్ వ్యాధులు నియంత్రణ, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ఎక్కడైనా వ్యాధులు ప్రబలితేన తక్షణమే వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధులు నియంత్రణ చర్యలు చేపట్టాలని చెప్పారు. ముఖ్యంగా నీళ్ల, ఆహార కల్తీ వల్ల డయేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయని ప్రజలు జాగ్రత్తలు పాటించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై గ్రామ, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీవో, ఎంపీవో, ఎపిఓ, మండల.ప్రత్యేక అధికారులు సమావేశం నిర్వహించాలని స్పష్టం చేశారు. వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో అవెన్యూ డ్రైవ్ చేపట్టాలని అన్నారు. మండల వారీగా కేటాయించిన మేర మొక్కలు నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్కను జియో టాకింగ్ చేయాలని సూచించారు. నూటికి నూరు శాతం మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించే విస్తరించే విధంగా గ్రీనరీగా తయారు చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేయాలని పంపిణీ వివరణ నమోదుతో పాటు మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలన్నా%ఎ%రు. మండల స్థాయిలో ఎంపీడీవో ఎంపీఓ, ఏపీఓ, మండల స్పెషల్ ఆఫీసర్లతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు డిఎల్పిఓలు, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, డిఆర్‌డిఓ పిడి శ్రీనివాసరావు, సంబంధిత డిఎల్‌పిఓలు, డిపిఓలు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృత్యువాత

- రూ.80వేల ఆస్తి నష్టం



నవతెలంగాణ-పుల్కల్

మేత మేసుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లిన ఓ ఎద్దు.. ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై మృత్యువాత పడింది. ఈ ఘటన పుల్కల్ మండల పరిధిలోని రాయపాడులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయపాడు గ్రామానికి చెందిన జంగం అంజయ్య వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే శుక్రవారం రోజున కాడెద్దులను తీసుకొని పత్తి చేనులో దంతే పట్టి.. మేత కోసమని పక్కనున్న బీడు భూమిలో ఆ ఎద్దులను వదిలిపెట్టాడు. మేత మేసుకుంటూ ఆ ఎద్దులు ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై ఓ ఎద్దు అక్కడిక్కడే మృత్యువాత పడింది. ఆ ఎద్దు విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని.. దీనికి పూర్తి బాధ్యత విద్యుత్ అధికారులదే అన్నారు. ఆర్థిక సాయం అందించి తమను ఆదుకోవాలని కోరారు.

'మహాధర్నా'కు తరలిన అంగన్వాడీలు



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని ప్రత్యేకించి రిటైర్మెంట్ బెనిఫిట్ కనీస వేతనాలు అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు తదితర అనేక రకాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఛలో హైదరాబాద్ ఐసిడిఎస్ కమీషనరేట్ మహాధర్నాకు జహీరాబాద్ నుంచి వందలాదిగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ.. అంగన్వాడీ పట్ల ప్రభుత్వం వైఖరి సరైంది కాదని తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కమీషనర్ ధర్నా వద్దకు వచ్చి మాట్లాడారు.తదనంతరం ఆఫీస్ లో చర్చలు జరిపి సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తామని, ప్రభుత్వం నిర్ణయాలు చేయాల్సినవి ప్రభుత్వంతో చర్చించి పరిష్కారం చేస్తామని నిర్దిష్టంగా హామీలు ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమములో యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత కోశాధికారి మంగ, రాష్ట్ర నాయకులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ జిల్లా కమిటీ సభ్యుడు వంశీకృష్ణ అంగన్వాడీ యూనియన్ జహీరాబాద్ ప్రాజెక్ట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శోభ, నాగమణి, నాయకురాళ్లు విజయలక్ష్మి, గౌరమ్మ, జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బలోపేతం కోసం ప్రతి కమ్యూనిస్టు కృషి చేయాలి

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్విరామంగా పనిచేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం సీపీఐ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐకి కంచుకోట అయిన హుస్నాబాద్‌లో ఎప్పటి లాగే పార్టీ నిర్మాణం కోసం గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సీపీఐ నాయకత్వం కృషి చేయాలని కోరారు . తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుంచి నేటి వరకు హుస్నాబాద్ ప్రాంతంలో సీపీఐ అనేక పోరాటాలు, త్యాగాలు చేసిన చరిత్ర ఉందన్నారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినతుల ద్వారా కానీ ఉద్యమాల ద్వారా సమస్యను పరిష్కరించడానికి ముందుండాలని కార్యకర్తలను ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్యనారాయణ, యెడల వనేష్, పొదిల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

- మాజీ ఎంపీ వి.హనుమంతరావు



నవతెలంగాణ-సిద్దిపేట

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కల్చర్ మాది, రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పాం, చేసి చూపిస్తున్నామని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. సిద్దిపేటలో ఎన్నికల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొందరలోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని, ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోకపోవడం వల్లే కొంతమంది రైతులకు మాఫీ కాలేదన్నారు. కార్యకర్తలు మాఫీ కానీ అర్హులైన రైతులను గుర్తించి వారికి మాఫీ అయ్యేలా చూడాలని సూచించారు. ఆగస్టు 15లోగా అందరికీ రెండు లక్షల రుణాలను మాఫీ చేస్తామని, ఆనాడు యూపీఏ చైర్‌పర్సన్ సోనియా ఉన్నప్పుడు 70,000 కోట్ల రుణాలను రైతుల కోసం మాఫీ చేశామన్నారు. కేసీఆర్ దళిత సీఎం అని చెప్పి దళితులను మోసం చేస్తే, మేము భట్టి విక్రమార్కను డిప్యూటీ సీఎం చేసి వారి ఆత్మ గౌరవాన్ని పెంచామన్నారు. మీరు పది ఏండ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు, మేము 7 నెలలోనే ఉద్యోగాల భర్తీ మొదలు పెట్టామని, టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చినప్పుడే ఆ పార్టీ పని కథమైందన్నారు. వద్దన్నా వినకుండా కేసీఆర్ పేరు కోసం ప్రాజెక్టులను కట్టి, కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని, ప్రాజెక్టులు అన్ని ఇప్పుడు నేలలోకి కూరుకుపోతున్నాయన్నారు. అప్పట్లో ప్రగతి భవన్‌కు సెక్రటేరియట్‌కు ఎవరిని రానిచ్చే వారు కాదని, మా ప్రజా పాలనలో అందరికీ అనుమతి ఉందన్నారు. రైతులు ప్రతిపక్షాల మోసపూరిత మాటలను నమ్మవద్దన్నారు. కేంద్రంలో మోడీ కూడా రెండు కోట్ల ఉద్యోగాల పేరుతో జనాలను మోసం చేశారన్నారు. 25 కోట్ల మందికి సహాయం చేశానని చెప్పుకుంటున్న మోడీ, ఎవరికి చేశారో బయటపెట్టాలని కోరారు. ఆంధ్రాలో విశాఖ ఉక్కు కోసం మేం పోరాడుతాం, స్పెషల్ స్టేటస్ కోసం కూడా పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరికృష్ణ, అత్తు, కలిముద్దీన్, శ్రీనివాస్, పాండు, గోపి పాల్గొన్నారు.

పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-మునిపల్లి

పచ్చదనం, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని కంకోల్ గ్రామ ప్రత్యేక అధికారి, సంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేక అధికారి రామాచారి సూచించారు. ఫ్రైడే డ్రైడేలో భాగంగా కంకోల్ గ్రామంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పచ్చదనం పరిశుభ్రత పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరినందన్ రావు, ఏపీవో యాదగిరి గ్రామపంచాయతీ కార్యదర్శి సంతోష, ఫీల్డ్ అసిస్టెంట్ అర్చన పాల్గొన్నారు.

పాలకుల వైఫల్యాలే కళాకారులకు అస్త్రాలు



నవతెలంగాణ-జహీరాబాద్

పాలకుల వైఫల్యాలే కళాకారులకు అస్త్రాలు అని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఏ నాగభూషణం అన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే కళాకారులు దినదిన గండంగా బతుకీడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జహీరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజానాట్యమండలి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్రోద్యమం నుంచి నేటి వరకు పాలకవర్గాల వైఫల్యాలను ప్రజానాట్యమండలి ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నదన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రజల పక్షాన నిలబడి పోరాడిందన్నారు. కళనే వృత్తిగా నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. భవిష్యత్తులో కళాకారులందరినీ ఐక్యం చేసి కళాకారుల సమస్యలపై పోరాడుతామన్నారు.కార్యక్రమంలో అంజయ్య,నర్సింలు, రామచంద్రం,నారాయణ,రాములుతదితరులు పాల్గొన్నారు.

అనంతరం ప్రజానాట్యమండలి జహీరాబాద్ మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎర్రోళ్ల మాణిక్యం, ఉపాధ్యక్షులుగా వై.రాజు, కే.ఎల్లయ్య ప్రధాన కార్యదర్శిగా మదినం అంజయ్య సహాయ కార్యదర్శిగా వెంకటయ్య, రాములు, కమిటీ సభ్యులుగా ప్రవీణ్‌కుమార్, లక్ష్మయ్య యశ్వంత్, అనిల్‌కుమార్, శ్రీనివాస్, దుర్గాప్రసాద్, రవి, శ్రీకాంత్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బేషరతుగా రైతులందరుకీ రుణమాఫీ అమలు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టుగా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీని బేషరతుగా అమలు చేయాలని బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ పథకం నిబంధనలు రైతులకు రుణమాఫీని దూరం చేసే విధంగా మారాయని విమర్శించారు. రేషన్‌కార్డును ప్రమాణికంగా తీసుకోవడం వల్ల లక్షలాది మంది రైతులకు రుణమాఫీ వర్తించకుండా పోయే ప్రమాదం ఉన్నదన్నారు. అదే విధంగా ఆదాయ పన్ను పేరుతో మరికొంత మందికి, రీ షెడ్యూల్ పేరుతో ఇంకొంత మందికి మొత్తంగా రుణమాఫీ ఎగ్గొట్టి రైతులను మోసం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రూ.34 వేల కోట్ల మేర రుణమాఫీని ఒకేసారి బేషరతుగా అమలు చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు నిబంధనల పేరుతో అన్నదా తలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. రూ. లక్ష లోపు పంట రుణాలను కేవలం రూ.7వేల కోట్లకు పరిమితం చేశారని విమ ర్శించారు. నిబంధనల పేరుతో రైతుల సంఖ్యను కుదించే ప్రయత్నం చేయకుండా.. మేనిఫేస్టోలో హామీ ఇచ్చిన విధంగా సంపూర్ణంగా రైతులకు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరా యింపులు ప్రోత్సహించడంలో రేవంత్.. కేసీఆర్‌ను మించి పోయారని విమర్శించారు. ఇతర పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రె స్‌లో చేర్చుకోవడంపై రేవంత్ రెడ్డికి ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంపై లేదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. మహిళలకు ఇస్తామన్న రూ. 2500 ఎప్పటినుంచి ఇస్తారో ప్రకటించాలని కోరారు.

కొండపాక ఫిషరీస్‌కు జాతీయ స్థాయి గుర్తింపు



నవతెలంగాణ-కొండపాక

సిద్దిపేట జిల్లాలో మత్స్యకారులకు సేవలు అందించటమే లక్ష్యంగా ప్రకృతి పర్యావరణ సంస్థ నేతృత్వంలో ఏర్పాటైన కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ పనితీరుకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని మదురైలో జరిగిన జాతీయ స్థాయి మత్స్య శిఖరాగ్ర సమావేశంలో కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ తరఫున ప్రతినిధులు టి. రాజు పాల్గొన్నారు. జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చిన సందర్భంగా శుక్రవారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ ప్రియాంక అల పాలకవర్గాన్ని అభినందించారు. 500 మంది ముదిరాజ్ మత్స్యకారుల భాగస్వామ్యంతో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ప్రయోజనాలను పొందేలా కృషి చేస్తున్న కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ సీఈఓ నారదాసు ఈశ్వర్‌తో పాటుగా పాలకవర్గాన్ని అభినందించారు. శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్న డైరెక్టర్ రాజుకు సర్టిఫికెట్‌ను అందజేశారు. ప్రకృతి పర్యావరణ సంస్థ నేతృత్వంలో మత్స్యకార రైతులకు అందిస్తున్న సేవల్ని కమిషనర్ అభినందించారు. కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ రాబోవు రోజుల్లో ప్రగతి సాధించేలా మత్స్య సంపద పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

మూర్ఛతో పడిపోయిన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించిన సీఐ



నవతెలంగాణ-చేర్యాల

మూర్ఛ (ఫిడ్స్)తో కింద పడిపోయిన వ్యక్తిని సీఐ ఎల్.శ్రీను తన పోలీస్ వాహనంలో తీసుకెళ్లి ఆసుపత్రిలో చేర్పించిన సంఘటన చేర్యాల పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కొమురవెల్లి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బొంగు తిరుపతి రెడ్డి శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జాతీయ రహదారిపై మూర్ఛతో కింద పడిపోగా అదే సమయంలో సిద్దిపేట నుంచి చేర్యాలకు వాహనంలో వెళుతున్న చేర్యాల సీఐ ఎల్.శ్రీను వెంటనే వాహనాన్ని ఆపి పోలీసు వాహనంలో తిరుపతి రెడ్డిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి అయన బంధువులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా మానవత్వాన్ని చాటిన సీఐని ప్రజలు అభినందించారు.

విజయసాయిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మహాన్యూస్ చైర్మెన్ వంశీతో పాటు పలు మీడియా సంస్థలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విజయసాయిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా జర్నలిస్టులు, టీయూ డబ్ల్యూజేఐజేయూ సంఘ నాయకులు అదనపు కలెక్టర్ మాధురికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సీనియర్ జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజేఐజేయూ అధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ.. విజయసాయిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధ్యతగల హోదాలో ఉండి ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా పనిచేస్తున్న మీడియా సంస్థలపై వ్యాఖ్యలు సరికాదన్నారు. ఇప్పటికైనా బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం అయితే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మొహమ్మద్ సిధిఖ్ ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఆసిఫ్, శ్రీనివాస్ ,రాజేష్ ,ఆంజనేయులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం తగదు



నవతెలంగాణ-ఝరాసంగం

వర్షకాలం నేపథ్యంలో పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా హెచ్చరించారు. మండల పరిధిలోని చీల్కేపల్లి గ్రామాన్ని శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలోని మురుగు కాల్వలు, ఇళ్ళ ముందు నీటితో నిల్వ ఉన్న ప్లాస్టిక్ డబ్బాలను పరిశీలించారు. ప్లాస్టిక్ డబ్బాల్లో నీటి నిల్వ ఉంచకూడదని.. నీరు నిల్వ ఉంటే దోమలు గుడ్లు పెట్టి వాటి సంఖ్యను పెంచి వ్యాధులు వ్యాప్తి చేస్తాయన్నారు. వ్యాధులు సంక్రమించకుండా ఉండాలంటే తప్పని సరిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలన్నారు. స్థానిక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఆయన వెంట ఎంపివో లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి తిరుపతి ఉన్నారు.

రుణమాఫీ పేరిట రైతులను మభ్యపెట్టిన కాంగ్రెస్



నవతెలంగాణ-సంగారెడ్డి

రుణమాఫీ పేరిట రైతులను కాంగ్రెస్ పార్టీ మభ్యపెట్టిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ. 31 వేల కోట్లు ఒకేసారి రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటనలిచ్చి.. కేవలం రూ.6 వేల కోట్లు మాత్రమే చేశారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో మొదటి విడతలో 35 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్లు రుణ మాఫీ కింద చెల్లించారన్నారు. లక్ష లోపు రుణాల మొత్తం కేసీఆర్ హయాంలో 19 వేల కోట్లు ఉంటే.. ఇపుడు 6 వేల కోట్లకు ఎలా తగ్గిందని ప్రశ్నించారు. 3 కోట్ల టన్నుల ధాన్యాన్ని కేసీఆర్ హయంలో రైతులు పండించారని రైతులకు కేసీఆర్ ఆనందాన్నిస్తే.. కాంగ్రెస్ ఆందోళన మిగిలిచ్చిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతల మొహంలోనే ఆనందం కనిపిస్తుంది తప్పా రైతుల మొహంలో లేదన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-రామచంద్రాపురం

ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పటాన్చెరువు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని రామచంద్రాపురం కాంగ్రెస్ నాయకులు, ఏకే ఫౌండేషన్ చైర్మెన్ షేక్ అబ్దుల్ ఖదీర్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు మొహమ్మద్ కాజా, అలీ, అత్తర్, రమేష్ పటేల్, సంతోష్, సతీష్ తదితరులు శుక్రవారం పటాన్చెరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

పదోన్నతి పై వెళ్లిన అధికారికి సన్మానం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలో ఎన్నో ఏండ్లుగా పంచాయతీరాజ్ ఏఈగా విధులు నిర్వహించిన కృష్ణ.. తాండూర్‌కు బదిలీపై వెళ్లారు. దాంతో ఆయన్ను ఎంపీడీవో కార్యాల యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు శాలువాతో శుక్రవారం సన్మానించారు. సన్మానించిన వారిలో ఎంపీడీవో సురేష్, రాజేష్ , ప్రజా ప్రతినిధులు రాజ్ కుమార్, వీరారెడ్డి, జగనాథ్ రెడ్డి, షఫీయేద్దిన్, కాంట్రాక్టర్లు మోహన్‌రెడ్డి, అబ్బు సుకూర్, మునీర్, తదితరులున్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని అక్సాన్‌ల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహరెడ్డి ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ రుణమాఫీని నెరవేరుస్తున్నదన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



నవతెలంగాణ-ఝరాసంగం

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల రుణమాఫీలో భాగంగా.. లక్ష రూపాయలు మాఫీ చేసి రైతులను అప్పుల నుంచి రుణ విముక్తులను చేయడంపై మండల మాజీ జెడ్పీటీసీ వినీల నరేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి.. మొదటి విడతగా రూ. లక్షలోపు రుణమాఫీకి శ్రీకారం చుట్టి మాఫీ చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులను రుణ విముక్తులను చేసి వ్యవసాయం దండగ కాదు ఓ పండగ అని, రైతుల ల్లో నమ్మకాన్ని నిలబెట్టిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. రాబోవు రోజుల్లో రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందని అందులో ఎలాంటి అనుమానాలు లేవని స్పష్టం చేశారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-జహీరాబాద్

అన్ని వర్గాల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. నియోజకవర్గంలోని పలురువు లబ్దిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్‌లో గల ఎస్వీ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో మొత్తం 78మంది లబ్ధిదారులకు రూ.7.8 కోట్ల పైచిలుకు విలువ గల చెక్కులను పంపిణీ చేశామన్నారు. జహీరాబాద్ మండలంలో 193, న్యాల్కల్ మండలంలో 175, కోహీర్ మండలం 158, మొగుడంపల్లి మండలం 41, ఝరాసంగం మండలం 141 మొత్తంగా 708 చెక్కుల ద్వారా రూ.7,08,82,128 లు పంపిణీ చేసినట్టు చెప్పారు. ఎన్నికల కోడ్, రకరకాల కారణాలతో ఈ చెక్కుల పంపిణీ ఆలస్యమైందన్నారు. నాడు ప్రధాని మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు దేశవ్యాప్తంగా రైతులకు రుణమాఫీ చేశామని.. అలాగే ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ రుణమాఫీ చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రుణమాఫీ చేశారని ఇది చరిత్రలో నిలిచి పోయే సత్యమన్నారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఎక్కడైనా షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మికి సంబంధించిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే వాటిని వెంటనే అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి కూడా ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసిందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ కూడా చేపట్టిందన్నారు. దశలవారీగా సమస్యలన్నింటినీ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ రాజు అధ్యక్షత వహించగా సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్ ఎన్. గిరిదర్ రెడ్డితో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతరావు పాటిల్, చంద్రప్ప నరసింహారెడ్డి, రామలింగారెడ్డి, మక్షుద్, శ్రీనివాస్ రెడ్డి ,హర్షద్, కిషన్ పవర్ ,రాములు, అశోక్, జహంగీర్ , ముబీన్ ,భాస్కర్, యూనుస్జ,గదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-అమీన్‌పూర్

రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రైతులకు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాలతో అమీనుపూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శివాలయం చౌరస్తాలో శుక్రవారం అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఆగష్టు15వ తేదీలోగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామన్నారు. ఏడుపాయల వనదుర్గ మాత సాక్షిగా అన్న మాట నెరవేర్చిన ముఖ్యమంత్రికి రైతులందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన రుణమాఫీ హామీని నెరవేర్చి కాంగ్రెస్ పార్టీ మాట నిలబెట్టుకున్నదన్నారు. రుణమాఫీ చేయటానికి తమవంతు సహకారం అందించిన మంత్రి దామోదర రాజ నరసింహకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొల్లూరి మల్లేష్, యూసుఫ్, సద్దుల మల్లేష్, ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, బీరంగూడ శివాలయం చైర్మెన్ సుధాకర్, రమేష్ యాదవ్, కుమ్మరి మహేష్, సతీష్, భిక్షపతి, భవానీపూర్ శంకర్, మహిపాల్‌రెడ్డి, శరత్, పెద్ద మల్లేష్, గోపాల్‌రెడ్డి, రామచంద్రా రెడ్డి, కృష్ణ యాదవ్, శ్రీనివాస్, ఇక్రిశాట్ మల్లేష్, ఇక్రిశాట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు వివిఎన్ డ్రగ్స్ కార్మికుల ఆందోళన



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని గడ్డపోతారం పారిశ్రామిక వాడకు చెందిన వివిఎస్ డ్రగ్స్ పరిశ్రమ కార్మికుల ఆందోళన శుక్రవారానికి రెండో రోజుకు చేరుకున్నాయి. ఏడు నెలలుగా తమకు జీతభత్యాలు అందించడం లేదని.. పరిశ్రమ యాజమాన్యం తీరును నిరసిస్తూ కార్మికులు గురువారం నిరసన ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్లాంట్ కాలం పై ఎక్కిన కార్మికులు కిందకు దిగకుండా ఆందోళన చేస్తున్నా యాజమాన్యం స్పందించకపోవడం సరికాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 350 పై చిలుకు కార్మికులకు వేతనాలు రావాల్సి ఉందని.. వేతనాలు అందకపోతే కుటుంబాలు ఎలా గడుస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

ఆ కార్మికుల నిరసనకు బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ సంఘీభావాన్ని ప్రకటించారు. కార్మికుల సమస్య పరిష్కారానికి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రవిసింగ్‌తో పాటుగా అనిల్, జగన్, సుదర్శన్, బాధిత కార్మికులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలి



నవతెలంగాణ-కంది

నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలనే డిమాండ్‌తో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల, కార్మిక సమాఖ్య పిలుపుమేరకు మండలంలోని ఎద్దు మైలారం గ్రామ శివారులో గల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఓఎఫ్‌సిఈయు ఆధ్వర్యంలో శుక్రవాకరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓఎఫ్సీ యూనియన్ అధ్యక్షులు ఎస్.మల్లేశం మాట్లాడుతూ.. వేతన సవరణ సంఘాన్ని వెంటనే నియమించాలన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలన్నారు. పద్దెనిమిది నెలల కరువు భత్యం వెంటనే చెల్లించాలి. కారుణ్య నియామకాల్లో ఐదు శాతం పరిమితిని తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ నరసింహులు, జేసీఎం ఫోర్ మెంబర్ ఎం మల్లేశం, క్లబ్ మెంబర్ రమేష్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి విజేతగా కోర్టు తీర్పు

- నాలుగేండ్ల తర్వాత తీర్పు ఇచ్చిన కోర్టు
- జడ్జిమెంట్ కాపీని అడిషనల్ కలెక్టర్‌కి

అందజేసిన బొల్లారం కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీలో 2020 జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థే విజేతగా కోర్టు తీర్పునిచ్చింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. బొల్లారం మున్సి పాల్టీలో 2020లో జరిగిన ఎన్నికల్లో చౌదరి సామాజిక వర్గానికి చెందిన బూరం శైలజ అనే మహిళ బీసీ జనరల్ స్థానం (10వ వార్డు)లో పోటీ చేసి గెలుపొందింది. ఈ మేరకు రెండోస్థానంలో ఉన్న ఇండిపెండెంట్ అభ్యర్థి నరసిం హారాజు సంగారెడ్డి జిల్లా కోర్టును ఆశ్రయించాడు. నాలుగ న్నర ఏండ్ల విచారణ అనంతరం న్యాయాధికారి రెండో స్థానంలో ఉన్న ఇండిపెండెంట్ అభ్యర్థి నరసింహ రాజును ఎన్నికలో విజేతగా ఎంపిక చేశారు. న్యాయాధికారి ఇచ్చిన జడ్జిమెంట్ కాపీని బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ నాయ కులు, కౌన్సిలర్లు అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్‌కు శుక్రవారం అందజేశారు. కాగా నరసింహ రాజుకి తగు విధంగా న్యాయం చేస్తామని అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపా ధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పుల్లగూర్ల లక్ష్మారెడ్డి, సీనియర్ నేత గుండ్ల మహేందర్‌రెడ్డి, రాజ గోపాల్, నరసింహారాజు, వెంకటయ్య, యువత నాయకులు ప్రవీణ్‌రెడ్డి, బషీర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపన్యాస, వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-సంగారెడ్డి

లయనిస్టిక్ సంవత్సరంలో భాగంగా అంతర్జాతీయ యువత నైపుణ్య దినోత్సవం, అంతర్జాతీయ న్యాయ దినోత్సవాలను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ శోభ అధ్యక్షతన ఉపన్యాస, వ్యాసరచన పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మెన్ లయన్ శంకరి విజయేందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు, యువకులు తమలో దాగి ఉన్న వివిద నైపుణ్యాలను ప్రదర్శించడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. ఉపన్యాస, వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు లయన్ కలాలి చంద్రశేకర్ గౌడ్ దాతృత్వంతో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, లయన్స్ జార్జి మ్యాథ్యూ, నాయి కోటి రామప్ప, కోశాధికారి శేషత్వం క్రిష్ణ ,లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మెన్ డి.హన్మంత్ గౌడ్, లయన్స్ జోన్ చైర్మెన్ లయన్ వెంకటేశం, లయన్స్ క్వెస్ట్ చైర్మెన్ లాడె మల్లేశం, లయ న్ సభ్యులు మాణిక్‌రావు, రామచంద్రం, ప్రభాకర్, భరతయ్య, శ్రీదర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, మల్లేశం, సి.ఆర్.పి.దత్తు తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ జామ్‌లో ప్రతిభ చాటిన గీతం విద్యార్థిని రీతి దత్తా



నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని బీఎస్సీ స్టాటిస్టిక్స్ విద్యార్థిని రీతి దత్తా చౌధురి ఎమ్మెస్సీలో ప్రవేశం కోసం నిర్వహించిన ఐఐటి జాయింట్ అడ్మిషన్ టెస్ట్‌లో 333 అఖిల భారత ర్యాంక్ సాధించింది. దాంతోపాటు, సీయూఈటీ పీజీ పరీక్షలో కూడా ఆమె ప్రతిభ కనబరిచి, దేశంలోని అనేక ప్రతిష్టాత్మక విశ్వ విద్యాలయాల్లో ప్రవేశానికి మార్గం సుగమం చేసుకుంది. రీతి అత్యుత్తమ ప్రదర్శనతో హైదరాబాద్ విశ్వవిద్యాలయం (15వ ర్యాంకు), బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, పాండి చ్చేరి విశ్వ విద్యాలయం (10వ ర్యాంకు), తమిళనాడులోని కేంద్రీయ విశ్వవిద్యాలయం (1వ) ర్యాంకు)తో సహా అగ్రశ్రేణి సంస్థల్లో ఆమె సీట్లను సంపాదించింది. ఇది ఆమె విద్యా నైపుణ్యాన్ని ఎత్తిచూపడమే గాక, స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణితశాస్త్ర విభాగం అందిస్తున్న అత్యుత్తమ విద్యకు కూడా నిదర్శనంగా నిలుస్తోంది. గీతం విశ్వవిద్యాలయంలోని అధ్యాపకుల నుంచి తనకు లభించిన అమూల్య ముద్దతు, మార్గదర్శకత్వానికి రీతి దత్తా కృతజ్ఞతలు తెలిపారు. 'అధ్యాపకుల తిరుగులేని ముద్దతు, మార్గదర్శనం లేకుండా ఈ విజయం సాధ్యం కాదు. వారి అంకితభావం, ప్రోత్సాహం నా విద్యా ప్రయాణానికి మూలస్తంభంగా ఉన్నాయి. నా లక్ష్యాల కోసం శ్రద్ధగా పనిచేయడానికి నాకు శక్తినిస్తాయి' అని ఆమె పేర్కొన్నారు. మంచి ర్యాంకు సాధించిన రీతి దత్తాను గీతం ఉన్నతాధికారులు, అధ్యాపకులు, సహచర విద్యార్థులు ప్రశంసించారు.

రైతు రుణమాఫీతో సంబురాలు





నవతెలంగాణ-కోహిర్

తెలంగాణ సర్కార్ రైతు రుణమాఫీ చేయడం పట్ల మండల పరిధిలోని నాగిరెడ్డి, బిలాల్పూర్ గ్రామాల్లో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. రైతు మొహాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిందంటూ సంబురాలు జరిపారు. ఆగస్టు 15వ తేదీ లోగా మూడు విడతల్లో రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోహిర్ మండల సీనియర్ నాయకుడు దాసరి సాయిలు, పెండ అంజయ్య, సిరిపురం రాములు, మంగలి పండరి, విట్టల్, ఎండి నజరుద్దీన్, సిహెచ్ జనార్దన్, అదేవిధంగా బిలాల్పూర్ గ్రామ నాయకులు మునీరుద్దీన్, నసీర్, పటేల్ రాజు, ధర్మయ్య, కిష్టయ్య నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ప్రతీ సోమవారం ప్రజావాణి

నవతెలంగాణ-వట్‌పల్లి

వట్‌పల్లి మండలాభివృద్ధి కార్యాలయంలో ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో శశిప్రభ తెలిపారు. కలెక్టరేట్‌లోని ప్రజావాణి కార్యక్రమానికి దరఖాస్తులు వెల్లువెత్తుతుండడం తో.. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రాల్లోనే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి సమస్యలు పరిష్కరించను న్నట్టు తెలిపారు. సమస్యలతో సతమతం అవుతున్న వారు ఆధారాలతో ఈ ప్రజావాణిలో ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ఏపీజీవీబీ బ్యాంకులో 754 మంది రైతులకు రుణమాఫీ

● మేనేజర్ మురళీకృష్ణ



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో 754 మంది రైతులకు రుణమాఫీ వచ్చిందని మేనేజర్ మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణాలు మాఫీ చేయాడం సంతోషకర విషయమే రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొత్తం రూ.4,53,17,452లు మాఫీ వచ్చిందన్నారు. మాఫీ వచ్చిన రైతులందరూ వారి వారి ఆధార్ కార్డుజిరాక్స్ బ్యాంకు ఖాతా బుక్కు జిరాక్స్, పట్టా పాసు బుక్కు జిరాక్స్, వన్ బి జిరాక్స్, రెండు ఫోటోలు, రెవెన్యూ స్టాంపులను బ్యాంకుకు తీసుకురావాలన్నారు. సోమవారం చల్మెడ రైతులు, మంగళవారం చిన్న నిజాంపేట, రామేశ్వరం పల్లి, బుధవారం పెద్ద నిజాంపేట రైతులు, గురువారం బచ్చురాజ్ పల్లి, జడ్చర్ తండా, శుక్రవారం నస్కల్, నగరం, శనివారం నందగోకుల్, రాంపూర్, గ్రామాల రైతులు బ్యాంకుకు వచ్చి ధ్రువపత్రాలను అందజేయాలన్నారు.

విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీయాలి

● మండల విద్యాధికారి నీలకంఠం



నవతెలంగాణ-కొల్చారం

విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయ సిబ్బందిపై ఉందని మండల విద్యాధికారి నీలకంఠం అన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థుల నాణ్యత ప్రమాణాలను పెంచి, సామర్థ్యాల సాధనకై బోధనలో నూతన పద్ధతులను అవలంబించాలని సూచించారు. అదేవిధంగా ఈ నెలలో జరిగే పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలని విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని వివరించాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టకోట పాఠశాలలో డ్రైడే ఫ్రైడే



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పురపాలక సంఘం పరిధిలోని పుట్టకోట స్కూల్ యందు డ్రైడే ఫ్రైడేలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, ముదిరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. మామిండ్ల జ్యోతి కృష్ణ మాట్లాడుతూ వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ పాఠశాలలో ఉన్న వివిధ సమస్యలను మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడంతో వెనువెంటనే స్పందించి మున్సిపల్ అధికారులకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల జ్యోతి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, కౌన్సిలర్ శ్రీశైలంగౌడ్, జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు, వార్డు ఆఫీసర్లు భాస్కర్, శ్రీకాంత్, దేవరాజు, రమేష్, బాబు, జవాన్లు వెంకటేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలపై డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ జిల్లా తపాలా శాఖ విభాగం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు తపాల శాఖ అందించే వివిధ సేవలపై అవగాహన సదస్సును నిర్వహించినట్టు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పోస్టుమాస్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తపాలా శాఖ చిన్న మొత్తాల పొదుపు పథకాల గురించి, అందించే సేవల గురించి వివరించారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ హర్షవర్ధన్, తపాలా శాఖలో ఇన్సూరెన్స్ రంగంలో, పోస్టల్ అకౌంట్, ఫైనాన్షియల్ సర్వీసెస్, పాస్పోర్ట్, ఆధార్ సేవల గురించి తపాల శాఖ అందించే వివిధ సౌకర్యాల గురించి వివరంగా తెలిపారు. ఇండియన్ పోస్టల్ బ్యాంకింగ్ మేనేజర్ శ్రీనివాస్, తపాలా శాఖ వారి ఐపీబీపీయాప్ ద్వారా డిజిటల్ ట్రాన్సాక్షన్స్ రక్షణగా చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ రెడ్డి, డాక్టర్ తిరుమల్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, హరిత, నిదర్శిని, చంద్రశేఖర్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మొహరం పండుగ



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో శుక్రవారం మొహరం పండుగను పురస్కరించుకొని పీర్లను ఊరేగింపుగా నిర్వహించారు. పీర్లను తిలకించేందుకు గ్రామ ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి ఊదు బెల్లం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ, కులాలకు అతీతంగా గ్రామంలో పీర్ల పండుగను ఘనంగా చేసుకోంటామని, కులమతాలకతీకతంగా గ్రామంలోని మహిళలు యువకులు దూల ఆటలాడుతారన్నారు. ప్రతి ఏడాది ఈ పండుగను ఘనంగా నిర్వహించుకుంటామన్నారు. మండల గ్రామ ప్రజలకు మొహరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాఫర్, అబ్దుల్ పాషా, అబ్దుల్, ఖాసీం,ఫెరోజ్, హసీన్, షాదుల్, రఫీల్, ఆసిఫ్, ఫయాజ్, పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాళ్లకు ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-చేగుంట

ఉమ్మడి చేగుంట మండలంలోని చెట్ల తిమ్మాయి పల్లి పరిధిలోని పులిగుట్ట ఎంపీపీ ఎస్ పాఠశాల ఉపాధ్యాయుల అత్మీల వీడ్కోలు పలికారు. ఇందులో భాగంగా శుక్రవారం సేవాలాల్ యూత్, మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ ఆధ్యర్యంలో రజిత ఉపాధ్యారాలు గీతాంజలి ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముకేష్, ప్రధానోపాధ్యాయులు నవీన్, ఉపాధ్యాడు శంకర్, యూత్ సభ్యులు మనోహర్, మోహన్, రవి, జవి లింగం ,సురేష్ ,సాగర్, శ్రీను, నరేష్, విఠల్ నాయక్, సంగ్య ,లాలు , తదితరులు పాల్గోన్నారు.

ఆషాడ మాసంలో గోరింటాకు సంబరాలు



నవతెలంగాణ-నిజాంపేట

ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని నిజాంపేట మండల కేంద్రంలో మహిళలందరూ కలిసి గోరింటాకు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకుంటే శుభాలు కలుగుతాయని మహిళల ప్రగాఢ నమ్మకం. గోరింటాకు అనగా గౌరీ ఇంట ఆకు అని గౌరీ దేవి గా భావించుకొని మహిళలందరము కలిసి గోరింటాకు పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. హిందుత్వాన్ని పెంపొందించుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళల సోదరీమణులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలుమాజీ ఎంపిటిసి లహరి రెడ్డి,శోభ, వినోద,పావని, రజిత, వీణ,పద్మ,మంగ,శోభ,శ్రీలత, పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్ పెద్దమ్మ మహమ్మద్ హిమాంబి (70) అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, తక్షణ సహాయం కింద రూ.5 వేలు ఆర్థిక సాయం గ్రామ బీఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బరాజా గౌడ్, పర్ష గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పెద్దఅంజాగౌడ్, యాదగిరి, తిరుమల గౌడ్, యాదగిరి, ఫిరోజ్, ఖలీల్, అన్వర్, సొడ శీను, లింగం గౌడ్, పీరయ్య శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందించిన ముదిరాజ్ సంఘం నాయకులు



నవతెలంగాణ-తూప్రాన్

మండల పరిధిలోని నాగులపల్లి గ్రామానికి చెందిన చిట్టబోయిన బాదయ్య అనారోగ్యంతో చనిపోయాడు. నాగులపల్లి గ్రామానికి చెందిన ఎంగలి వెంకటేష్ ముదిరాజ్ ద్వారా సమాచారం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి తలారి బిక్షపతి రూ. 10 వేల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందించారు. ఉమ్మడి మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి తలారి బిక్షపతి మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి ముదిరాజ్ సంఘం అండగా నిలుస్తుందని అన్నారు. కష్టకాలంలో ఉన్న ముదిరాజ్ కుటుంబ సభ్యులను ఆదుకోవడంతో ముదిరాజులకు సేవ చేసిన భాగ్యం కలుగుతుందన్నారు. వీరితోపాటు వంటిమామిడి గ్రామానికి చెందిన కాశ బోయిన బ్రదర్స్ కూరగాయల వ్యాపారి స్వామి, నవీన్,శేఖర్, ప్రజ్ఞాపూర్ పట్టణానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రొట్టెల శ్రీనివాస్, మనోహరాబాద్ మండల అధ్యక్షులు అంబాపురం వెంకటయ్య తదితరులు మృతుని కుమారుడు సురేష్ కు దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేశారు.

జీవో నెంబర్ 10ని రద్దు చేయాలి

● రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి
● సమ్మె కాలం వేతనాలు ఇవ్వాలి
● కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి
● సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, కడారి నాగరాజు
● ఛలో హైదరాబాద్ బయలుదేరిన అంగన్వాడీకార్యకర్తల



నవతెలంగాణ-నర్సాపూర్

జీవో నంబర్ 10ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజులు అన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఛలో హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, కడారి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తమ సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేశారని గుర్తు చేశారు. ఆ సందర్భంగా జేఏసీ రాష్ట్ర నాయకత్వంతో ఆర్థికమంత్రి హరీష్ రావు, ఐసిడిఎస్ మంత్రి సత్యవతి చర్చలు జరిగాయన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ పీఆర్సి లో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన ఐదు శాతం ఐఆర్ అంగన్వాడి టీచర్లకు వర్తింప చేస్తామని, మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా చేస్తూ జీవో ఇస్తామని, సమ్మె కాలపు వేతనాలు చెల్లిస్తామని ప్రమాద బీమా రెండు లక్షలు ఇస్తామని, స్పష్టమైన హామీని ఇచ్చారన్నారు. మంత్రులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఐసిడీఎస్ మంత్రి, అధికారులకు అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చామన్నారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు తయారు చేసింది తప్ప, మిగతా హామీలు అమలు నిర్ణయించిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి, జనబాయి, నాగరాణి, లత, శేషికల, స్వరూప, శ్యామల, యాదమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంపై ఫిర్యాదుతో సూపర్వైజర్ తనిఖీ



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని అంగన్వాడీ మూడవ సెంటర్‌ను అంగన్వాడీ సూపర్వైజర్ సుజాత శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ సెంటర్ పిల్లల తల్లిదండ్రులు గురువారం ఫోన్ చేసి అంగన్వాడీ 3 కేంద్రం లో అంగన్వాడీ టీచర్ అందుబాటులో లేదని ఫిర్యాదు చేశారని తెలిపారు. అందిన ఫిర్యాదు మేరకు అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించామన్నారు. తనిఖీలో వెలుగు చూసిన వివరాలను వివరిస్తూ తాను ఉదయం పది గంలకు కేంద్రానికి వచ్చి చూడగా టీచర్ అందుబాటులో లేదని, ఇద్దరి పిల్లలు మాత్రమే ఉన్నారని, రిజిస్టర్‌లు పరిశిలిద్దామని చూడగా రిజిస్టర్ లు లభ్యం కాలేవని, హాజరు రిజిస్టర్ మాత్రమే సెంటర్లో అందుబాటులో ఉందని తెలిపారు. హాజరు కూడా పదవ తేదీన వరకే వేసి ఉందని అన్నారు. గత వారం లో జరిగిన ట్రైనింగు సందర్భంగా మూడవ రోజు హాజరు కాలేదని కారణం కనుక్కోవడానికి ఫోన్లో సంప్రదించడానికి ప్రయత్నించగా స్పందించలేదన్నారు. గురువారం ఫిర్యాదు అందిన అనంతరం టీచర్ ను సంప్రదించడానికి ప్రయత్నించగా స్పందించలేదని, తరువాత తానే ఫోన్ చేసి తనకు అనారోగ్యం ఉందని, తాను తన బంధువుల వద్ద ఉంటూ చికిత్స తీసుకుంటున్నానని తెలిపారన్నారు. ఈ కేంద్రంలో ఆయా పోస్టు ఖాలీగా ఉందని, శుక్రవారం తనిఖీ చేయగా కేంద్రం లో ఇద్దరు పిల్లల తో పాటు ఒక ఆడనిషి ఉన్నారని, తనని ఎవరని ప్రశ్నించగా తాను ఇక్కడ ఆయాగా పని చేస్తున్నట్లు తెలిపిందన్నారు. టీచర్ సెలవు కొరకు అనుమతి కోరలేదని, తాను కూడా సెలవు ఇవ్వలేదని, అలాగే ఈ సెంటర్లో ఎలాంటి శాఖాపరమైన అనుమతులు లేకుండా అనధికారికంగా ఒక మనిషిని స్వంతంగా ఆయాగా నియమించుకున్నారన్నారు. కేంద్రంలో అందుబాటులో లేకున్నా ఆన్లైన్ లో తను సెంటర్ కు హాజరు అయినట్లు రోజు వేస్తూ, లబ్ధిదారుల హాజరు వేయడం లేదని అన్నారు. తన తనిఖీలో వెల్లడైన వివరాలను పై అధికారులకు పంపించి, అంగన్వాడీ మూడవ సెంటర్ టీచర్ పై తగిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు .

పెద్దమ్మ తల్లికి వెండి కిరీటం బహుకరణ

● పొతంశెట్టిపల్లి పెద్దమ్మ ఆలయంలో గిరిగల్ల నరేష్ గౌడ్, హేమ దంపతులు



నవతెలంగాణ- కొల్చారం

మండలంలోని పోతంశెట్టిపల్లి పెద్దమ్మ ఆలయంలో గ్రామానికి చెందిన గిరిగల్ల నరేష్ గౌడ్, హేమ దంపతులు అమ్మవారికి డప్పు చప్పుల్లతో ఊరేగింపు చేసుకుంటూ శుక్రవారం వెండి కిరీటాన్ని బహూకరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద నరేష్ గౌడ్ దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతంశెట్టిపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బోల కిష్టయ్య, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నర్సింలు, మాజీ సర్పంచ్ లు యాద గౌడ్, చిట్యాల యాదయ్య, మండల గౌడ సంఘం అధ్యక్షులు గజిని వెంకట్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సిద్ధి రాములు భాగ్యలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్, కొమ్ముల రాజ గౌడ్, మహేష్ గౌడ్, పుల్లబోయిన నర్సింలు, మహేష్, దాది గోపాల్, అంజా గౌడ్, గాండ్ల యాదగిరి, పులబోయిన పోచయ్య, పెంటయ్య, గడ్డమిది రాములు, పులబోయిన దుర్గేష్, గడ్డమీది బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు భరోసా కల్పించిన రుణమాఫీ



నవతెలంగాణ-నార్సింగి: రాష్ట్ర ప్రభుత్వం లక్షల రూపాయల రుణమాఫీకి శ్రీకారం చుట్టిన సందర్భంగా శేరిపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద కాంగ్రెస్ నాయకులు, రైతులు హర్షం ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించా రు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మీ నరసింహులు, చిన్న కృష్ణా గౌడ్, నరసింహులు గౌడ్, ప్రభా కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే రైతు రుణమాఫీ చేయడం చాలా సంతోషకర మన్నారు. శేరిపల్లి గ్రామంలో 137 మంది రైతులు రుణ మాఫీ పొందారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియ ర్ నాయకులు గజవెల్లి లక్ష్మి నరసింహులు, జంగం నరసిం హులు గౌడ్, తాళ్ల చిన్న కృష్ణ గౌడ్, బోయిని ప్రభాకర్, శ్రీరామ్ మల్లేశం, చెప్యాల బాలాజీ, శ్రీరామ్ భరత్, కాంగ్రెస్ నాయకులు, రైతులు బాలకృష్ణ గౌడ్, కందరి చిన్నబాబు, యూత్ నాయకుడు మోతిలాల్, చాకలి భూమయ్య, నేరెళ్ల మల్లేశం, పోతాన్ శ్రీనివాస్, కుంటోళ్ల సాయి, మహేష్ గౌడ్, అశోక్ గౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.







నవతెలంగాణ-తూప్రాన్: రుణమాఫీతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతుందని తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ అన్నారు. రుణమాఫీ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ చేయడం రైతులకు శుభ సూచికగా అభివర్ణించారు. గత ప్రభుత్వాలు రుణమాఫీ చేయడంలో విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఎల్లప్పుడు రైతు బాంధవులేనన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు నేత మహేందర్ రెడ్డి,తూప్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు రవీంద్ర గుప్తా, రవీందర్ రెడ్డి,భగవాన్ రెడ్డి,రఘుపతి,కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్,ఉమర్, శ్రీకాంత్ రెడ్డి,మహేందర్ రెడ్డి,జింక మల్లేష్ ,శ్రీనివాస్ రెడ్డి, అనిల్,ఆంజనేయులు, నర్సింగ రావు జయరాములు, కాంగ్రెస్ కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

రైతుల్లో సంతోషం

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేయడంతో రైతులు సంతోషంగా ఉన్నారని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ అన్నారు. గతంలో మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి, ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేశారన్నారు. జులై 18 చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజుగా అభివర్ణించారు.

రుణమాఫీ లబ్దిదారుల జాబితా విడుదల

రైతులకు ఏక కాలంలో రుణమాఫీ సంతోషించదగ్గ విషయమని తూప్రాన్ మండల ప్రత్యేక అధికారి ఎల్లయ్య అన్నారు. మండలంలోని గుండ్రెడ్డిపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రుణ మాఫీ లబ్దిదారుల జాబితాను విడుదల చేశారు. అనంతరం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో గంగమల్లు, తూప్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, కౌన్సిలర్లు రవీంద్ర గుప్తా, రవీంద్ర రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, జింక మల్లేష్ శ్రీనివాస్ రెడ్డి, జయరాములు, వ్యవసాయ అధికారులు సింధు, సంతోష్, కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాను ఎగ్గొట్టి రుణమాఫీ చేశారు

● హరీష్ రావు విసిరిన సవాలుకు భయపడి రుణమాఫీ చేశారు
● రైతు సంబరాల్లా లేదు కాంగ్రెస్ మీటింగ్‌లా ఉంది
● రైతు భరోసా డబ్బులు వెంటనే చెల్లించాలి
● రైతు బీమాను రెన్యువల్ చేయాలి
● ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను ఎగ్గొట్టి రైతులకు రుణమాఫీ చేసిందని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి విమర్శించారు . శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని ఆమె నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన రైతు రుణమాఫీ సంబరాలు రైతు రుణమాఫీ సంబరాలా కనిపించలేదని కేవలం కాంగ్రెస్ మీటింగ్ లా కనిపించిందన్నారు. ఈ సంబరాల్లో ఒక్క రైతు కూడా కనిపించలేదని కేవలం కాంగ్రెస్ నాయకులు మాత్రమే కనిపించారని ఆమె ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైస్ రాజశేఖర్ రెడ్డి చేసిన విధంగానే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేశారని కాంగ్రెస్ నాయకులు అనడంలో ఎటువంటి అర్థం లేదన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎటువంటి షరతులు లేకుండా ఏకకాలంలో రుణమాఫీ చేశారని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుతం స్వల్పకాలిక పంటలకు మాత్రమే రుణమాఫీ చేశారని దీర్ఘకాలిక పంటలకు చేయలేదని వెంటనే దీర్ఘకాలిక పంటలకు సైతం రుణమాఫీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు విసిరిన సవాల్ కు భయపడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ ఆగమేఘాల మీద చేశారు తప్ప రైతుల పై ఉన్న ప్రేమతో కాదన్నారు గత వారం రోజుల నుంచి నర్సాపూర్. అంబేద్కర్ చౌరస్తాలో కొండపోచమ్మ భూ నిర్వాసితులు రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే అది పట్టని కాంగ్రెస్ నాయకులు రుణమాఫీ సంబరాలు చేసుకోవడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. రైతులకు చెల్లించాల్సిన 11 వేల 500 కోట్ల రైతు భరోసా డబ్బులను వెంటనే చెల్లించాలన్నారు. ఆగస్టు నెలతో రైతు బీమా గడువు ముగుస్తున్నందున వెంటనే ప్రభుత్వం రైతు బీమాను రెన్యువల్ చేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో అధికారులకు ప్రజాప్రతినిధులు కనపడటం లేదని ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, నాయకులు సత్యం గౌడ్, రింగుల ప్రసాద్, షేక్ హుస్సేన్, వెంకటేష్, వీరేందర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులను బీసీ డీ నుంచి ఏ లోకి మార్చాలి

● ముదిరాజుల సమస్యల సమస్యలు పరిష్కరించాలి







నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న ముదిరాజులను బిసి-డి నుండి ఏలోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజుల కోపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి చెరువులు, కుంటలు ముదిరాజులకే హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో బీసీ ముదిరాజులకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. శాసనమండలిలో మూడు ఎమ్మెల్సీ లు, రాజ్యసభ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు నోముల శ్రీకాంత్, మండల అధ్యక్షుడు పెంటయ్య, ముదిరాజ్ మహాసభ నాయకులు శ్రీనివాస్ ,అరవింద్, లక్ష్మయ్య, గంగారాం, మహేందర్ ,రాములు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలో మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు కుక్కల రవీందర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ షేక్ కరీంకు వినతి పత్రం అందజేశారు. జీ.ఓ 15 ప్రకారం ముదిరాజ్ సామాజిక వర్గం ను బి.సి (డి) నుండి బీ.సీ (ఏ) లోకి మార్చాలని, ముదిరాజుల అభివృద్ధి కోసం కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యకారుల అభివృద్ధి కొరకు అభివృద్ధి బోర్డ్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని, తెలంగాణ మత్స్య సంపద అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్య అభివృద్ధి కో - ఆపరేటివ్ ఫెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్, పాలక మండలిని నియమించాలని కోరారు. విద్యలో వెనుకబడి ఉన్న కారణంగా ముదిరాజుల కోసం ప్రభుత్వం ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి, 65 సం. పైబడిన ముదిరాజ్ మత్స్యకారులకు ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుక్కల రవీందర్, గ్రామ అధ్యక్షుడు కండ్లకొయ యాదగిరి, సభ్యులు బొండ్ల సత్యనారాయణ, పున్న రమేష్, గుర్రాల స్వామి, దండు రాజేష్, జెట్టి యాదగిరి, కుక్కల సిద్ధిరాములు, గుర్రాల స్వామి, జెట్టి శ్రీనివాస్, కుక్కల సాయి తేజ, జెట్టి నరేందర్, పోచమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

ముదిరాజ్ కులస్తుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ముదిరాజుల మండల అధ్యక్షుడు నర్సింలు కోరారు. ఈ మేరకు శుక్రవారం తహశీల్దార్ తులసిరాంకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాయకష్టం చేస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్న ముదిరాజులను బీసీడీ నుంచి బీసీఏలో మార్చాలని కోరారు. చట్టసభల్లో 10% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ముదిరాజులకు ప్రత్యేకంగా సొసైటీలు ఏర్పాటు చేసి ముదిరాజులను మాత్రమే సొసైటీ చైర్మన్ నియమించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బీసీడీ నుంచి బీసీఏలకు మార్చాలని నిబంధన ఉన్నప్పటికీ చట్టసభల్లో మార్పు లేకపోవడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శెట్టి నరసింహులు స్వామి, తోట నరసింహులు, గోపాలకృష్ణ, పోచయ్య, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్



నవతెలంగాణ-నర్సాపూర్

హామీల అమలులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దీంతో ఆసుపత్రులకు వైద్యం కోసం వచ్చే రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోవైపు గ్రామ పంచాయతీలలో నిధులు లేక చెత్తాచెదారం తొలగించే ట్రాక్టర్లలో డీజిల్ పోయలేక నిలిపి వేస్తున్నారన్నారు. అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందుతుందన్నారు. కొత్త రేషన్ కార్డుల మాటి లేదని విమర్శించారు. అనేక సమస్యలతో ప్రజలు సతమతపడుతుంటే కాంగ్రెస్ నాయకులు మాత్రం రుణమాఫీ పేరిట సంబరాలు చేసుకోవడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బేషరతుగా రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రమణ రావు, కౌన్సిలర్లు సంఘసాని సురేష్, యాదగిరి, రాజేందర్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బీజేపీ నాయకులు పాప గారి రమేష్ గౌడ్, ఎద్దు రమేష్ యాదవ్, ఆంజనేయులు, బాల్రాజ్, రామ్ రెడ్డి, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

● రోడ్డు పనులు నిలిచిపోవడం వల్లనే యాక్సిడెంట్లు
● వెంటనే రోడ్డు పనులు మొదలు పెట్టాలని గ్రామస్తుల వేడుకోలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని కొత్త బస్టాప్ వద్ద కంకర టిప్పర్ లారీకి ఒక వ్యక్తి అడ్డం రావడంతో అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వచ్చిన లారీలు టిప్పర్ను ఢీకొనడంతో కంకర టిప్పర్ రెండు బైకుల మీదికి వెళ్లడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఒక బైకు పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది, ఒక బైకు పాక్షికంగా దెబ్బతిన్నది. జేసీబీ సహాయంతో టిప్పర్‌ను బయటకు తీయడం జరిగింది. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. డ్రైవర్‌కు మాత్రం బలమైన గాయాలు తగలడంతో మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. నేషనల్ హైవే రోడ్డు పనులు మొదలుపెట్టి ఏడాది దాటినప్పటికీ మండల కేంద్రంలో నేటికీ పూర్తి కాకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నేషనల్ హైవే రోడ్డు ఇంజనీర్లను వివరణ కోరగా మిషన్ భగీరథ పైప్ లైన్లు వేసిన తర్వాతనే రోడ్డు వేస్తామని తెలిపారు. మిషన్ భగీరథ కాంట్రాక్టర్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, మండల కేంద్రంలో నేషనల్ హైవే రోడ్డు పనులు మొదలుపెట్టేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇసుక వేలం ఎప్పుడో....?

- మట్టిగా మారుతున్న ఇసుక
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక లారీ, ట్రాక్టర్ల ఇసుకను పోలీసులు పట్టుకొని. రెవెన్యూ అధికారులకు అప్పగించి రెండు నెలలు గడుస్తున్నా, రెవెన్యూ అధికారులు అక్రమంగా పట్టుకున్న ఇసుకను వేలంపాట వేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో కార్యాలయం ముందు పోసిన ఇసుక మట్టిగా మారుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమంగా పట్టుకున్న ఇసుకను వేలం వేస్తే ప్రభుత్వ ఖజానాకు కొంత ఆదాయం వచ్చే అవకాశం ఉన్నా, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ ఇసుకను వేలంపాట వేసి ప్రభుత్వ ఖజానాకు ఆదాయం సమకూర్చాలని. మండల ప్రజలు కోరుతున్నారు.

మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని రక్షిద్దాం

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక మున్సిపాలిటీని హరిత దుబ్బాకగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, 'మొక్కలు నాటుదాం. పర్యావరణాన్ని రక్షిద్దాం' అన్ననినాదంతో ప్రతి ఒక్కరూ ఈ వన మహోత్సవంలో భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 12వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ బట్టు యాదమ్మ ఎల్లంతో ఇంటింటికి పూలు, పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. త్వరలోనే మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో మొక్కల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్, మెప్మా సీఓ రేణుక, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం నిర్ణయం రైతులకు వరం

నవతెలంగాణ-గజ్వేల్



రైతు రుణమాఫీ రైతులకు వరంగా మారిందని గజ్వేల్ మండల కాంగ్రెస్ నాయకులు వరద నాగరాజు శుక్రవారం తెలిపారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆయన విమర్శించారు. అభివృద్ధి రేవంత్ రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. నియంత పాలన చేయడంతో రైతులు, ప్రజలు గత ప్రభుత్వాన్ని ఇంటికి పంపినట్లు ఆయన తెలిపారు. 6 గ్యారంటీలో దశలవారీగా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు విద్యుత్ ఉచితం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రూ 500 గ్యాస్ తదితర పథకాలను అమలు చేశారని ఆయన చెప్పారు. రైతులకు రుణమాఫీ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ మాజీ నర్సారెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కుక్కల దాడిలో బాలుడు మృతి చెందడం బాధాకరం

నవతెలంగాణ-మిరుదొడ్డి



మేడ్చల్ జిల్లా జవహర్ నగర్‌లో వీధి కుక్కల దాడిలో బాలుడు మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో బాలుడి కుటుంబాన్ని చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. బతుకుదెరువు కోసం వెళితే పుత్రశోకం మిగిలిందని కుటుంబ సభ్యులు బోరున విలపించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అధైర్యపడవద్దని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. వీధి కుక్కల దాడిలో బాలుడు మృతి చెందడం దురదృష్టకరమన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రాజేశం, భూపాల్ గౌడ్, విజయ్ రెడ్డి, భూమా గౌడ్, భూపతి గౌడ్ పలువురు పాల్గొన్నారు.

నాటిన మొక్కను కాపాడాలి

నవతెలంగాణ-నంగునూరు



నాటిన ప్రతి మొక్కను కాపాడాలని ఈజీఎస్ ఇంచార్జి ఏపీఓ ప్రభాకర్ రావు అన్నారు. శుక్రవారం నంగునూరు గ్రామ పంచాయతీ పరిధిలో బస్టాండ్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. డివైడర్ పైన మొక్కలను పెంచడం ద్వారా రోడ్డు అందంగా ఆకర్షణీయంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి.చంద్రకళ, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింగరావు, కారోబార్లు, ఎంజిఎన్ ఆర్ఈజీఎస్ కూలీలు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

- మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉమాశశి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ప్రతి ఒక్కరు ఏడాది పాటు సమయం దొరికినప్పుడల్లా మొక్కలు నాటాలని గజ్వేల్ మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉమా శశి అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు అమ్మ పేరు మీద ఒక చెట్టు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉమా శశి మాట్లాడుతూ గజ్వేల్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం పిలుపునందుకొని ఏక్ పేడ్ మాకేనాం అభ్యాస్ అమ్మ పేరు మీద ఒక చెట్టు అను కార్యక్రమన్ని నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా జాతీయ సేవా పథకం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పివి ఉమాశశి, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ బి కస్తూరిబాయ్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. చెట్ల పెంపకం పైననే మానవ జీవన మనుగడ ఆధారపడి ఉందన్నారు. ప్రతి ప్రాణికోటి సంరక్షణకై స్వచ్ఛమైన గాలి వాతావరణం కొరకు ప్రతి ఒక్కరు తల్లి పేరు మీద ఒక మొక్క నాటి వాటి సంరక్షణకు బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి జయరాజు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భార్గవి, లయ, నిఖిత, సంధ్య, రమ్య, కళాశాల అధ్యాపకులు, శ్రీమతి కవిత, భావన, నీలిమ, శిరీష, సంపత్, వంశీలు, తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి అమ్మవారి బోనాలు

నవతెలంగాణ-మిరుదొడ్డి



మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మిరుదొడ్డి మండల కేంద్రంలోని మహంకాళి అమ్మవారికి నిర్వహించే బోనాల కార్యక్రమం విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షులు ఎలుముల స్వామి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పసుల కాడి అంజయ్యలు కోరారు. శుక్రవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరు సమావేశంలో వారు మాట్లాడుతూ, ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా అమ్మవారికి బోనాల సమర్పించడం జరుగుతుందన్నారు. పురాయితులు విట్టల రాజ పున్నయ్య శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాల సమర్పించిన తర్వాత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కాబట్టి గ్రామ ప్రజలు, భక్తులు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు కుంట నారాయణ, గున్నాల బిక్షపతి, కుంట రాజు, సాన తిరుపతి, సిరినేని వెంకటయ్య, శేఖర్, నర్సింలుతోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా మూల నక్షత్ర విశేష పూజలు

నవతెలంగాణ-వర్గల్



వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శుక్రవారం మూల నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా చదువులతల్లి శారదా శాకాంబరీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తొలుత క్షేత్రంలో విశేష, పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు, అలంకరణ చండీ హెూమం, పారాయణం, లక్ష ద్రాక్ష, లక్షపుష్పార్చన ఘనంగా నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ముందస్తు ఏర్పాట్లు చేయగా ఆలయ సముదాయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. తెల్లవారుజామున ఆలయ వ్యవస్థాపకుడు యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు మూల మహోత్సవానికి అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకుడు చంద్రశేఖర శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ.. ఆషాడ మాసంలో నిర్వహించే మూల మహోత్సవంలో భాగంగా శ్రీవిద్య సరస్వతీ అమ్మవారు శాకాంబరీ అవతారంలో భక్తులకు దర్శనమివ్వడం ఆనవాయితీగా వస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రకృతి సిద్ధమైన కూరగాయలు, పండ్ల ఫలాలతో అమ్మవారిని వైభవంగా అలంకరించడం ప్రత్యేకంగా నిలుస్తోందన్నారు..అలాగే ఆలయానికి అనుబంధంగా వెలసిన శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ శనైశ్చర, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర, శ్రీ సుబ్రహ్మణ్య, శ్రీ చాముండేశ్వరి క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. కాగా క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

నవతెలంగాణ-కొండపాక

పరిసరాల పరిశుభ్రతతోనే ఎలాంటి వ్యాధులు దరి చేరవని కొండపాక మండలం మర్పడగ స్పెషల్ ఆఫీసర్, కొండపాక తహసిల్దార్ దిలీప్ నాయక్ తెలిపారు. శుక్రవారం గ్రామంలో పర్యటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చుని పేర్కొన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ మిషన్‌తో దోమల మందు స్ప్రే చేపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మ, నాయకులు ఆంజనేయులు, తిరుపతిరెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు

నిద్రపోతున్న నిఘా నేత్రాలు

- గ్రామపంచాయతీ నిధుల నుంచి రూ.2,33,265లు
- సీసీ కెమెరాల బాధ్యత అధికారులదా పోలీసులదా



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ గ్రామంలో నిద్రపోతున్న నిఘా నేత్రాలు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులను ప్రజలను పోలీసులు కోరారు. గత సంవత్సరం మే 10వ తేదిన గ్రామపంచాయతీ నిధుల నుంచి రూ.233,265లతో గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన కొద్ది రోజులకే అవి పని చేయకుండా పోయాయి. అప్పటి నుంచి వాటిని పట్టించుకున్న నాధుడే కరువయ్యారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పడమే తప్ప వాటిని వినియోగంలోకి తేవడంలో పూర్తిగా విఫలమయ్యారు. అధికారులు సైతం గ్రామపంచాయతీ నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించకుండా సీసీ కెమెరాలకు ఇవ్వడంతో అవి సంవత్సర కాలంగా పనిచేయకుండా పోయినా వాటికి మరమ్మతులు చేయించడంలో గ్రామపంచాయతీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాసిరకం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రామాలలో ఎలాంటి ఘటనలు జరిగిన గుర్తుపట్టేందుకు సీసీ కెమెరాలు దోహదపడతాయని చెప్పిన పోలీసులు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రారంభించిన నాడు కనిపించిన పోలీసులు ఇప్పటివరకు సీసీ కెమెరాల పనితనంపై పరిశీలించిన పాపాన పోలేదు. ఇప్పటికైనా గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు వినియోగంలోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు .

ఆశాలకు నష్టం కలిగించే పరీక్ష విధానాన్ని రద్దు చేయాలి

- ఫిక్స్ డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలి
- ఆశా వర్కర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా గౌరవాధ్యక్షుడు జీ.భాస్కర్



నవతెలంగాణ-దుబ్బాక

ఆశాలకు ఫిక్స్ వేతనంగా రూ.18 వేలు చెల్లించాలని..అలాగే వీరికి నష్టం కలిగించే పరీక్ష విధానాన్ని రద్దు చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ సిద్ది పేట జిల్లా గౌరవాధ్యక్షుడు జీ.భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం దుబ్బాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి జనార్దన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనంగా రూ.18 వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గతంలో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారని గుర్తు చేశారు.ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఇచ్చిన హామీలు నేటికీ అమలు కావడం లేదని విమర్శించారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని, వేసిన కమిటీ ఆశాల సమస్యలు అన్ని అంశాలు అధ్యయనం చేసి ప్రభుత్వానికి ఆశా వర్కర్ల సమస్యలపైన నివేదికను అందజేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. వీటితోపాటు పెండింగ్ పీఆర్సీ ఎరియర్స్, కరోనా రిస్క్ అలవెన్స్ ఇచ్చే విధంగా చూస్తామని, సమ్మె కాలం వేతనాలు చెల్లిస్తామని, ఇతర పెండింగ్ బిల్లులు కూడా చెల్లిస్తామని హామీనిచ్చారని, వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని హామీనిచ్చిందన్నారు. వాటిలో ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి కమీషనర్ స్పందిస్తూ రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిజిస్టర్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని..పై అంశాల్లో ఒక్క సమ్మెకాలం వేతనాలు మాత్రమే ప్రభుత్వం చెల్లించి, ఇతర సమస్యలు నేటికీ పరిష్కారం చేయలేదని మండిపడ్డారు. ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ఇప్పటివరకు అనేకసార్లు ఆరోగ్య శాఖామంత్రి, రాష్ట్ర అధికారులకు అనేక విజ్ఞప్తులు చేశామన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఆశాల సమస్యలు పరిష్కారం చేయకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని లేని ఎడల ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పై సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపెల్లి భాస్కర్, ఆశా వర్కర్లు భాగ్యలక్ష్మి, శారద, సంతోష, చేంద్రకళ, బాబాయ్, స్వరూప, భారతీ, లత, వసుందర, శోభ, మణెమ్మ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

- క్రీడా మైదానం కబ్జాకు ప్రయత్నం చేస్తున్న నేతలు.
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణ పరిధిలోని ప్రభుత్వ భూములు అన్నింటిని కాపాడాలని గుర్తింపు బోర్డులు వేసి, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ (ఎం) గజ్వేల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఐఓసి వెనకాల ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో అనేక ప్రాంతాలలో ఇప్పటికే ప్రభుత్వ స్థలాలు అన్యాకాంతమయ్యాయని, మిగిలి ఉన్న స్థలాలను కబ్జా యత్నాలకు పాల్పడడం జరుగుతుందన్నారు. సమగ్రంగా సర్వే నిర్వహించి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఐఓసి వెనకాల ఉన్న 338/1 సర్వే నెంబర్లలోని 2.13 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రహరీ గోడ నిర్మించి పట్టణ అభివృద్ధి కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని దశాబ్దాలుగా క్రీడలకు, వాకింగ్, సభలకు సమావేశాలకు కేంద్రమైన స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుందన్నారు. దీని అడ్డుకుంటామన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. గజ్వేల్ నియోజకవర్గ కేంద్రమని పట్టణంలో ప్రజలకు అందుబాటులో, నియోజకవర్గ కేంద్రంలో సభలకు సమావేశాలకు అందుబాటులో ఉండే స్థలం ఇది ఒకటి మాత్రమేనన్నారు. స్థానిక ప్రజలకు అవసరాలు, ప్రభుత్వ, రాజకీయ పార్టీల అవసరాల కోసం, యువతీ యువకుల ఆటస్థల కోసం అన్నిటికి అనువైన స్థలంగా ఈ మైదానం ఉన్నదన్నారు. దీనిని పట్టణ ప్రజలు ప్రభుత్వ యంత్రాంగం కాపాడుకోవాలన్నారు. ఈ మైదానంలో రోజు ఉదయం, సాయంత్రం పట్టణ ప్రజలు వ్యాయామం, వాకింగ్ , యువకులు విద్యార్థులు రకరకాల ఆటలు, వ్యక్తిగత భద్రత కోసం కరాటే, కుంగ్‌ఫ్యూ వంటి వాటిలో శిక్షణ పొందడం జరుగుతుందన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లు ఈ మైదానంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.అందరికీ అందుబాటులో ఉండే కోట్లాది రూపాయల విలువ గల ఈ స్థలంపై నాయకుల కన్ను పడిందంటూ కబ్జాలకు అమ్మకాలకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ పత్రికల్లో ప్రచారం జరుగుతుందన్నారు. ప్రభుత్వం దీన్ని బాధ్యతగా తీసుకొని భవిష్యత్తు తరాల అవసరాల కోసం గజ్వేల్ పట్టణంలో ని ఈ మైదానాన్ని పరిరక్షించి ప్రజలకు మరింత అందుబాటులోకి వచ్చే విధంగా సౌకర్యాలు కల్పించి మైదానం అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) పార్టీ నాయకులు రంగారెడ్డి బండ స్వామి అహ్మద్ వెంకట చారి పాల్గొన్నారు.

రుణ మాఫీ చారిత్రాత్మక నిర్ణయం

- పిఏసిఎస్ ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలి
- చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి



నవ తెలంగాణ-మిరుదొడ్డి

రుణ మాఫీ చారిత్రాత్మక నిర్ణయమని మిరుదొడ్డి పి ఏసిఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి అన్నారు. శుక్రవారం డైరీ ఫామ్ రైతులు కుంట అనిల్‌కు రూ.2,09,250, నీల నాగయ్యకు రూ.2,04,518ల రుణ చెక్కులను చైర్మన్ రాజలింగారెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఏసిఎస్ ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డైరీ, ఫౌల్ట్రీ రైతులకు రుణాలు అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలు రైతులను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మేలుకోరే నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. ప్రజా పాలన అంటే ఎట్లనో ప్రజా ప్రభుత్వం అంటే ఎట్లనో సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ముఖ్యమంత్రి అమలు చేస్తారని చెప్పారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు మాఫీ చేస్తామని చెప్పినట్టే నేడు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మొదటి విడతలు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేశారన్నారు. రైతుల పక్షాన నిలబడిన సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ రాజు, భగవాన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రుణమాఫీ మాట నిలబెట్టుకున్నాం

- హరీష్ రావునీ రాజీనామా మాట నిల బెట్టుకో



నవతెలంగాణ-నంగునూరు

మాట ఇచ్చి మడమ తిప్పనిదే కాంగ్రెస్ ప్రభుత్వమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎంరేవంత్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ్మా, కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డిల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యాదగిరి విలేకరులతో మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన పంట రుణాల మాఫీ హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చిన విధంగానేగానే హరీష్ రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. మాట ఇచ్చి మడమ తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వ మని మరోసారి నిరూపించు కున్నామన్నారు. ప్రభుత్వం రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని మాజీ మంత్రి హరీష్ రావు విసిరిన సవాలు నిలుపుకోవాలని లేకుంటే రాజీనామా చేసేంత వరకు వారిని విడిచి పెట్టబోమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, మాజీ ఎంపీటీసీ ఎనగందుల నితిన్, నాయకులు గౌరబోయిన సంపత్, అనరాజు నాగరాజు, చెలికాని యాదగిరి యాదవ్, గోనెపల్లి శివ గౌడ్, జంగిటి శ్రీనివాస్, రాగుల కృష్ణ, బాలయ్య,రంగు అశోక్, గాండ్ల రమేష్, రాములు, రజినీకాంత్, జైపాల్ రెడ్డి, ఘనపూర్ రమేష్, రాజు, బంగారు నర్సింలు, శ్రీకాంత్, చింటూ, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడ్డ ప్రభుత్వం


నవతెలంగాణ-గజ్వేల్



రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని రైతు రుణమాఫీతో తేలిపోయిందని జాలిగామ మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అజ్జర్, నక్క రాములు గౌడ్‌లు అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కడిగా అమలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు. రానున్న కాలంలో గ్రామం అభివృద్ధి చెందుతుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని వారు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణాకర్ రెడ్డి, ఆంజనేయులు, నర్సింహులు గౌడ్, శంకరయ్య, ఎల్లయ్య, చంద్రయ్య, నరసయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీకి ఇన్ని తీసుకురావాలా

- అప్పు తీసుకున్నప్పుడు ఆధార్ ఒకటే అడిగారు



నవతెలంగాణ-గజ్వేల్

రైతు రుణమాఫీ అయిందని రైతుల్లో సంతోషం లేకుండా బ్యాంకు మేనేజర్లు సూపర్వైజర్లు అప్పుడే రైతులకు చెక్కర్లు కొట్టిస్తున్నారు. మేము అప్పు తీసుకున్నప్పుడు ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకం ఉంటే సరిపోతుందన్న బ్యాంకు మేనేజర్లు ప్రభుత్వం తమకు వచ్చే రుణమాఫీ ఇచ్చేందుకు అన్ని కొర్రీలు పెడుతున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతు రుణమాఫీలో భాగంగా శుక్రవారం బ్యాంకుల వద్ద రైతులు బారులు తీరారు. అయితే బ్యాంకు సిబ్బంది సూపర్వైజర్లు మాత్రం అన్నీ ఉంటేనే బ్యాంకుకు రావాలని సూచించడంతో రైతులు ఇంటి ముఖం పడుతున్నారు. బ్యాంకు ముఖద్వారం వద్ద రైతులకు సూచనలు, పోస్టర్లు అతికించారు. దీంతో రైతులు దీని పెద్దగా చూడకుండా నేరుగా బ్యాంకు లోకి వెళుతున్నారు. బ్యాంకు సిబ్బంది సూపర్వైజర్ చెప్పలేక బయట అతికించడం చూడలేదా అంటూ విసుక్కుంటున్నారు. ఇదేంటి సార్ మేము అప్పు తీసుకున్నప్పుడు ఒక ఆధార్ కార్డు పాస్ పుస్తకమే తీసుకు రమ్మన్నారు. [illegible] ఖాతాదారులకు గమనిక అంటూ బ్యాంకుల ముందు పోస్టర్ దర్శనం ఇచ్చింది. పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, వన్ బి ఒరిజినల్ మూడు పేజీలు, ఆధార్ జిరాక్స్, బ్యాంకు ఖాతాబుక్కు జిరాక్స్, రెండు ఫోటోలు, రెండు రసీదు టికెట్లు, మీ ఫోన్ నెంబరు, అన్ని జిరాక్సు పత్రాల పై సంతకాలు చేసి తీసుకురావాలని బ్యాంక్ మేనేజర్ రైతులకు సూచిస్తున్నారు. ఇది చూసిన రైతులు ఏమి చేయలేక ఇంటి ముఖం పడుతున్నారు. అంతే కాకుండా పాత బాకీలు కోసం అడుగుతున్నట్లు కొందరు రైతులు పేర్కొన్నారు. చాలా బ్యాంకులో ఈ పరిస్థితి ఉండడంతో రుణమాఫీ డబ్బులు మాఫీ చేయడానికి ఇన్ని కొర్రీలు పెడుతున్నారా అంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు.

పట్టణ పరిశుభ్రత మనందరి బాధ్యత

- మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి



నవతెలంగాణ-సిద్దిపేట

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తెలిపారు. ప్రతి శుక్రవారం అందరూ డ్రై డే పాటించాలని, పట్టణ పరిశుభ్రత మనందరి బాధ్యత అని తెలిపారు. 11 వార్డులోని కాల్లకుంట్ల కాలనీలో కౌన్సిలర్ దాసరి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌తో కలిసి ఫ్రైడే డ్రైడే కార్య కమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. తద్వారా దోమలను నివారించవచ్చన్నారు. ఇళ్ళ వద్ద హౌజ్‌లో నీరు నిల్వ ఉండడం గమనించిన కమిషనర్ వెంటనే నీటిని తొలగింపచేశారు. పాడి చెత్త ఇంట్లో నిల్వ ఉంచకుండా వెంటనే ఇంటి యజమానితో తొలగింప చేసి అవగాహన కల్పించారు. ఇలా చెత్త ఉండటం వలన దోమల వృద్ధి చెందుతాయని, వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. దోమల నివారణకు మున్సిపల్ ఫాగింగ్ మిషన్ వస్తుందా, నల్లాలు, మున్సిపల్ చెత్త వాహనం సమయానికి వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వార్డులో వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో, మురికి కాలువలో దోమ లార్వా నివారణకై మలాతిన్ పిచికారి చేపించారు. వార్డులో పర్యటిస్తున్న సమయంలో నీటి ట్యాంక్ వద్ద అపరిశుభ్రంగా ఉండటం గమనించి వెంటనే పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయించి, ట్యాంక్ చుట్టూ బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-మద్దూరు

వర్షాకాలంలో ప్రజలు తమ ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని. పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యం, దోమల, నివారణపై ప్రజలకు అవగాహన కల్పించి మురుగు కాలువలలో ఆయిల్ బాల్స్ వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే దోమలు స్వైరవిహారం చేసి ఇళ్లల్లోకి చేరి ప్రజలను అనారోగ్యాల పాలు చేస్తాయన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నాయకం లక్ష్మన్‌ను పరమార్శించిన హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట



ఇటీవల కాలుకి తీవ్ర గాయమై చికిత్స పొందిన సిద్దిపేట పట్టణ 23 వ వార్డ్ కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శుక్రవారం పరామర్శించారు. ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్ నాగరాజు, నాయకులు సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంగా మారిందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో ఆయన నివాసంలో పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ ఈ పథకాన్ని తీసుకొచ్చారని పది సంవత్సరాల్లో ఎంతోమంది పేదలకు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఎంతో ఉపయోగపడినట్లు ఆయన చెప్పారు. కేసీఆర్ హయంలో మంజూరైన చెక్కులను అందించినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి దేశంలో ఆదర్శంగా నిలిచిందని ఆయన చెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు ఆయన తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. 50 సంవత్సరాల ముందుకు అభివృద్ధి వెళ్లిందని ఆయన చెప్పారు. పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసినట్లు ఆయన తెలిపారు. సీఎం సహాయ నిధితో పేదలకు ఆర్థికపరంగా ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, మోహన్ బాబు తదితరులు ఉన్నారు.

ఘనంగా బడిబాట కార్యక్రమం

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, రాజేశ్వరి ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మ మాట బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుజాత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీలో చేర్పించాలన్నారు. గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ తల్లులకు అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే పిల్లలు విద్యకు ఆకర్షితులయ్యే విధంగా తల్లిదండ్రులే ప్రోత్సాహం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవెల్లి పాఠశాల ఉపాధ్యాయులు నోముల చంద్రారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకట నరసయ్య, రమణ గుగులోతు శంకర్, పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇల్లు వనం కావాలి

కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో ప్రతి ఇంటికి ఐదు మొక్కలు అందిస్తున్నామని మున్సిపల్ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య అన్నారు. శుక్రవారం వార్డులో ఇంటింటికి తిరుగుతూ మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఇంటి యజమానులకు మొక్కలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇల్లు వనంగా మారాలని పరిశుభ్రత పరిరక్షణ కోసం అందరూ కృషి చేయాలన్నారు. నాటిన మొక్కను రక్షించుకునే బాధ్యత ఇంటి యజమానికి ఉందన్నారు. గత ప్రభుత్వంలో లక్ష మొక్కలు నాటినట్లు ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ నాయకత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. పెండింగ్ పనులను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

యూరియాను అందుబాటులో ఉంచాలి

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండలంలో ప్రతి గ్రామంలో ఆగ్రోస్ రైతుసేవ కేంద్రాలు లేదా గోదాములు ఏర్పాటు చేసి రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని బిఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నవీన్ అన్నారు. శుక్రవారం ఏఓ వసంతరావుకు విన తిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటపొలాలకు ఎరువులు మందులు సబ్సిడీ రూపంలో ప్రభుత్వం అందించాలన్నారు. ప్రయివేటు దుకాణాలలో ప్రభుత్వంచే గుర్తింపు పొందని , ఇతర రాష్ట్రాలలో నుంచి దిగుమతి చేసే నకిలీ మందులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆగ్రోస్ రైతుసేవ కేంద్రంలో దళారులకు కాకుండా రైతులకు మాత్రమే ఎరువులు, యూరియా మందులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు

మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని మూడో వార్డులో కౌన్సిలర్ మరికంటి వరలక్ష్మి కనకయ్యతో కలిసి డ్రై డే డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులు నిత్యం శుభ్రంగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నామన్నారు. అదేవిధంగా వర్షాకాలంలో పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యక్తిగత శుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. వ్యక్తిగత శుభ్రతకు అదేవిధంగా పరిసర ప్రాంతాల శుభ్రతకు అందరూ సహకరించాలని వారు కోరారు. అంతేకాకుండా ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలని, మొక్కలు సంరక్షించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీధర్ రెడ్డి, శానిటర్ ఇన్స్పెక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.

ప్రతి రైతుకు రుణ మాఫీ వర్తింప చేయాలి

- బీఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు కొత్త కాదు
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్



తెలంగాణ రాష్ట్రంలో బ్యాంకు రుణాలు పొందిన రైతులందరికీ రూ.2 లక్షల రుణ మాఫీ అందించాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రైతుల రుణ మాఫీ లబ్దిదారుల జాబితాలో చాలా మంది రైతుల పేర్లు రాలేదన్నారు. వెంటనే అధికారులు వారిని గుర్తించి వారికి కూడా మాఫీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. జాబితాల్లో పేర్లు రాని రైతులు ఆందోళన చెందవద్దని వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకు అధికారులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. అర్హులైన ప్రతీ రైతుకు మాఫీ వర్తింప చేసే విధంగా బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన కొట్లాడుతుందన్నారు. బ్యాంకుల్లో రుణాలు పొందిన రైతుల్లో చాలా తక్కువ శాతం మంది రైతులకే రుణమాఫీ అయిందన్నారు. మిగతా రైతులందరికీ కూడా రుణ మాఫీ వర్తింప చేయాలని కోరారు. రుణమాఫీతో పాటు రైతులు విత్తనాలు పెట్టినా కూడా ఇంకా ఇవ్వని రైతు భరోసాను కూడా వెంటనే అందించాలని, అదే విధంగా వచ్చే నెలలో ముగుస్తున్న రైతు భీమా పథకం రెన్యువల్‌పై కూడా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు హరీష్ రావు విసిరిన ఛాలెంజ్ పూర్తిగా వినకుండానే తమకు తోచిన విధంగా మాట్లాడుతున్నారని, హరీష్ రావు స్పష్టంగా మీరు ఇచ్చిన 6 గ్యారెంటీలలోని 13 అంశాలను, రైతు రుణమాఫీని ఆగస్టు 15లోపు ఆమలు చేస్తే రాజీనామా చేసి మళ్ళీ ఉపఎన్నికల్లో కూడా పోటీ చేయనని లేని పక్షంలో ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తారా అని స్పష్టంగా సవాల్ విసిరారన్నారు. ఆ సవాల్‌కు ఇప్పటికి కట్టుబడి ఉన్నామని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా సవాల్ స్వీకరించి ఆగస్టు 15లోగా 6గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. హరీష్ రావు, పార్టీకి రాజీనామాలు కొత్త కాదని తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పదవులు వదులుకొని కొట్లాడిన చరిత్ర ఉందనే విషయాన్ని మరిచి పోవద్దన్నారు. పార్టీ మీద హరీష్ రావు మీద విమర్శలు మాని ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రజలకు సేవ చేసే ఆలోచన చేస్తే బాగుంటుందని హితవు పలికారు.

వర్షాలు సమృద్ధిగా కురువాలంటే మొక్కలు నాటాలి

మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్



వర్షాలు సమృద్ధిగా కురవాలంటే మొక్కలు నాటాలని ఆ మొక్కలే వృక్షాలుగా మారుతాయని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని పదో వార్డులో కౌన్సిలర్ రహీంతో కలిసి మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వర్షాలు గజ్వేల్ లో పడటం లేదని మొక్కలు భారీగా నాటాలని ఆయన కోరారు. మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో దోహద పడతాయన్నారు. మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని ఆయన చెప్పారు. మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్యతోపాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, అధికారులు ఇందులో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రధాన రోడ్ల గుండా మొక్కలు నాటుతున్నామని ఆయన చెప్పారు. ఇల్లు నందనవనంగా ఉంటుందని కాలుష్యం దరిదాపుల్లో కూడా రాదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రహీముద్దీన్, కమిషనర్ గోల్కొండ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి మొక్కల పంపిణీ

3వ వార్డు కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ప్రతి వ్యక్తి నాలుగు మొక్కలు పెంచే విధంగా బాధ్యత తీసుకుంటే హరిత తెలంగాణ సాధ్యమవుతుందని 3వ వార్డు కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు. శుక్రవారం వార్డులో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కలు పెంచడంలో ప్రాధాన్యత చూపించడం సంతోషకరమన్నారు. గతంలో మొక్కలు పెంచకపోవడంతో కరువు కాటకాలు సంభవించాయన్నారు. అలాంటి పరిస్థితి ఏర్పడకుండ మొక్కలు నాటే కార్యక్రమం మొదలు పెట్టారన్నారు. మొక్కలు నాటడమే కాకుండా దాని సంరక్షణ ముఖ్యమన్నారు. అలాగే ప్రతి ఇంటికి మొక్కలను అందజేయాలని మున్సిపల్ అధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అక్బర్, ఆర్పిలు, వార్డు మహిళలు, పాల్గొన్నారు.

కొండాపూర్‌లో ఆగని మట్టిదందా

- గ్రూపులుగా విడిపోయిన మట్టి వ్యాపారులు
- మట్టి రవాణాను అడ్డుకుని అధికారులకు సమాచారం ఇచ్చిన మరో వర్గం
- దారులలో ట్రెంచ్‌ను తవ్విన ఫారెస్టు అధికారులు
- ఫారెస్టులో నుంచి టిప్పర్లు నడిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ - మనోహరాబాద్

కొండాపూర్ గ్రామంలో మట్టిదందా ఆగడంలేదు. మైనింగ్ పర్మిషన్ పేరుతో విచ్చలవిడిగా మట్టి దందాను కొనసాగిస్తుండడంతో వ్యాపారులు పెరిగిపోయారు. దాంతో వ్యాపారులు రెండు వర్గాలుగా విడిపోయి అధికారులకు ఫిర్యాదులు చేసుకున్నారు. దాంతో ఫారెస్టు అధికారులు మట్టి టిప్పర్లు నడవకుండా రహదారులకు అడ్డుగా ఫారెస్టు అధికారులు ట్రెంచ్‌ను తవ్వారు. అలాగే ఎవరైనా ఫారెస్టులో నుంచి మట్టి టిప్పర్లను తరలిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సంఘటన మండలంలోని కొండాపూర్ గ్రామంలో గరువారం జరిగింది. వివరాల ప్రకారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో ప్రభుత్వం పరిశ్రమలను ఏర్పాటుకు భూములను తీసుకుని పారిశ్రామిక వేత్తలకు ఇచ్చింది. దాంతో పరిశ్రమలకు మట్టి అవసరం కావడంతో కొండాపూర్ గ్రామంలో మట్టి వ్యాపారులు అధికంగా తయారయ్యారు. అందరు కలిసి మట్టిని తరలిస్తున్నారు. కాగా కొందరు మట్టిని తరలించేందుకు మైనింగ్ శాఖ నుంచి అనుమతి తీసుకుని మట్టిని తరలిస్తున్నారు. కాగా అందులో నుండి మరో వర్గంను మట్టిని తీయవద్దంటు అడ్డుకున్నారు. దాంతో ఆ వర్గం వారు అధికారులకు ఫిర్యాదులు చేశారు. టిప్పర్ల ద్వారా మట్టిని ఫారెస్టులో నుంచి తరలిస్తున్నారని అయినప్పటికి ఫారెస్టు అధికారులు పట్టించుకోవడం లేదని దాంతో ఫారెస్టులోని చెట్లు పూర్తిగా నాశనమవుతున్నాయని, అక్రమంగా ఫారెస్టు నుంచి టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నా పట్టించుకోవడంలేదంటూ మరో వర్గం నాయకుడు నవీన్ ఆరోపించారు. దాంతో ఫారెస్టు అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఫిర్యాదులో ఫారెస్టు డిప్యూటీ రెంజర్ చంద్రేఖర్‌రెడ్డి, బీట్ ఆఫీసర్‌లు కలిసి వచ్చి అక్రమంగా ఫారెస్టులో నుండి టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్న సంఘటను పరిశీలించారు. ఫారెస్టు నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని తెలుసుకుని



జేసీబీ యంత్రంతో ఫారెస్టులోని రోడ్డులో ట్రెంచ్‌ను తవ్వించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఫారెస్టులో నుంచి అక్రమంగా టిప్పర్లతో మట్టిని తరలించినట్టు ఫిర్యాదులోస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫారెస్టులో నుంచి టిప్పర్లు వెలితే దుమ్ము మొక్కలపై, చెట్లపై పడి అవి ఎదగవని తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఫారెస్టులో నుంచి తరలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని డిప్యూటీ రెంజర్ చంద్రశేఖర్‌రెడ్డి హెచ్చరించారు.

రైతు రుణమాఫీపై హర్షం.. సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-రాయపోల్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షులు ఆది బాలకృష్ణ పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన దాఖలాలు లేవన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని గుర్తు చేశారు. మళ్లీ రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడంతో రైతులకు ఎంతగానో మేలు చేకూరుతుందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని వరినాట్లు వేయకముందే అమలు చేస్తుండడం హర్షించదగ్గ విషయమన్నారు. మండలంలో రుణమాఫీ పొందిన రైతులందరికీ ఆయన అభినందనలు తెలిపారు. అన్నదాతలందరూ మళ్లీ రుణాలు తీసుకొని కొత్త పంటలు వేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసే కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా రైతాంగం ఉంటుందని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి, మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల అధ్యక్షుడు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ పెద్ద పండగ వాతావరణంలో రైతులు జరుపుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడు నెలల కాలంలోనే రైతులకు సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో రుణమాఫీ చేసి చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. గతంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కేంద్రంలోని మన్మోహన్ సింగ్ సర్కారుకు దక్కిందని, నేడు సీఎం, రాష్ట్ర కేబినెట్‌కు దక్కిందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ రైతులకు రుణమాఫీ చేస్తానని మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల రూపాయల్లో అప్పుల ఊబిలో నెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాల గౌడ్, తాజా మాజీ సర్పంచులు పోతారం అనసూయ ప్రతాప్, మాజీ సర్పంచ్ మధు, మాజీ టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దయాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు చాట్లపల్లి బాల గౌడ్, కోనపురం బాలు యాదవ్, మండల నరసింహులు, సుమలత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కమట మల్లేశం, ఫిషర్మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, కోరంద రవీందర్ రెడ్డి, వెంకటేశం, కడవెరుగు రమేష్, స్వామి కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

నవతెలంగాణ-గజ్వేల్

రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వంలో మరోచరిత్ర అని కాంగ్రెస్ నాయకులు రామచంద్ర రెడ్డి, ఆకుల ప్రభాకర్, అంజా గౌడ్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం అమ్మదిపూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో దిగవంత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రుణమాఫీ జరిగిందంటే పది సంవత్సరాల తర్వాత రేవంత్ రెడ్డి నాయకత్వంలో తిరిగి రైతు రుణమాఫీ జరగడం చరిత్ర అని అన్నారు. సంక్షేమ పథకాలు అమల్లో కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందని వారు విమర్శించారు. రైతు సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అనూష, కాంగ్రెస్ నాయకులు నర్సింహులు, ఎల్లా గౌడ్, రామచంద్రం, బాలరాజు, రాములు గౌడ్, వెంకట్ గౌడు, బిక్షపతి, నరేందర్ రెడ్డి, స్వామి, బాల్రెడ్డి, బ్రహ్మరెడ్డి తదితరులున్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గొల్లకుంట గ్రామంలో రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ సమక్షంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, దాని ప్రకారమే ప్రస్తుతం మొదటి విడత లక్ష రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు. పంద్రాగస్టు వరకు మిగతా రుణాలు మొత్తం మాఫీ అవుతాయన్నారు. రాబోవు రోజుల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో అక్కన్నపేట మండలాన్ని అభివృద్ధి పనులతో పరుగులు పెట్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు చింతల బాలరాజు, గ్రామ శాఖ అనుమాండ్ల రాజిరెడ్డి, గ్రామ ఉపాధ్యక్షుడు వెంకటరాజం, కాషబోయిన వెంకటయ్య, బైరి కనుకయ్య, రాజు, సోమయ్య రైతు మిత్ర ఉపాధ్యక్షుడు వెంకటయ్య, సమ్మయ్యల, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రం శివాజీ చౌరస్తాలో రుణమాఫీ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ లో జరిగిన రైతు డిక్లరేషన్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన మాట నిలబెట్టుకునే తత్వం ఉంటుందన్నారు. రైతులు పేద ప్రజలు సంక్షేమం అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నాటి ఇందిరాగాంధీ పాలన నుంచి నేటి రేవంత్ రెడ్డి పాలన వరకు పేద ప్రజల అభివృద్ధి కోసమే పనిచేయడం జరుగుతుందన్నారు. రైతులు బీఆర్ఎస్, బీజేపీల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలను ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండారు లాలు, మండల ఉపాధ్యక్షులు స్వామి, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, నాయకులు మల్లారెడ్డి, కర్నాల శ్రీనివాస్ రావు, దశరథ్ రెడ్డి, బాలకృష్ణ, నందం, రాజు, ఎల్లయ్య, కాసిం, శ్రీనివాస్









తదితరులు పాల్గొన్

నవతెలంగాణ-కొండపాక

రుణమాఫీ అమలు చేయడంపై కుకునూరుపల్లి కొండపాక మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేసి సీట్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో కోఆపరేటివ్ డైరెక్టర్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ వీరేశం, మాజీ సర్పంచులు నరేందర్, కందూరి ఐలయ్య,రుషి, రెడ్డమైన రవీందర్, రవి, సత్యం గౌడ్, చంద్రం, కనకయ్య , కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొండపాక మండలం మర్పడగ గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద సీఎం ఫ్లెక్సీకి హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూమ్ రెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, యాదగిరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

- తొగుట సీఐ షేక్ లతీఫ్

నవతెలంగాణ-రాయపోల్



మనిషి మనుగడకు చదువు, సంస్కారం, క్రమశిక్షణ, పెద్దలను గురువులను గౌరవించడం చాలా ముఖ్యమని విద్యార్థులు ఇష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలని తొగుట సీఐ షేక్ లతీఫ్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం అనాజీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ పనితీరు గంజాయి ఇతర మత్తు పదార్థాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలు వాడకం, మహిళల రక్షణ, షీ టీమ్స్ పనితీరు వంటి అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. మహిళల భద్రత తమ ముఖ్య బాధ్యత అని అన్నారు. చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసకావొద్దన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. సామాజిక రుగ్మతల గురించి, చదువుపై దృష్టి పెట్టి 10 జిపిఏ సాధించిన విద్యార్థులకు పోలీస్ శాఖ తరపున ఘనంగా సన్మానించి రివార్డు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరీ నిర్మల, గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి, మహిళ కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ రాంచంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో రోడ్లన్నీ శుభ్రం చేయాలి

నవతెలంగాణ-గజ్వేల్



మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో రోడ్లను శుభ్రం చేయాలని కమిషనర్ గోల్కొండ నరసయ్య తెలిపారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో కౌన్సిలర్ బాలమని శ్రీనివాసరెడ్డితో కలిసి వర్షంతో బురదగా మారిన రోడ్లను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం అయినందున మట్టి రోడ్ల ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందికి అధికారులకు సూచించారు. వార్డులో పరిశుభ్రత పాటించాలని ఆయన సూచించారు. మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. శుభ్రత పరిశుభ్రత పాటించాలని ఆయన చెప్పారు. దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోడ్డుపై నీరు నిలిస్తే దోమలు ఈగలు ఉంటాయని వాటిని నివారించాలని కోరారు. అంతేకాకుండా వార్డులో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి, ఏఈ శ్రీధర్ రెడ్డి, శానిటర్ ఇన్స్పెక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్లో ఏ రోడ్డు కూడా నాణ్యత లేదు

- క్వాలిటీ కంట్రోల్ అధికారులు దృష్టి పెట్టాలి
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సందిటి రంగారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



నియోజకవర్గ కేంద్రమైన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఏ ఒక్క రోడ్డు కూడా నాణ్యత లేదని సీపీఐ (ఎం) గజ్వేల్ మండల కార్యదర్శి సందిటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2014 నుంచి 2023 వరకు ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ నిధుల ద్వారా వేసిన ఏ ఒక్క సీసీ రోడ్డు కూడా నాణ్యత లేదని పేర్కొన్నారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఒకటి రెండు రోడ్లు చూసి చేతులు దులిపేసుకుంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. చిన్న వర్షం పడితేనే రోడ్లపై నీళ్లు నిలుస్తున్నాయని, రోడ్ల నిర్మాణంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగినట్లు ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా ఉండటంతో అధికారులు నాణ్యతగా పనిచేస్తారని గజ్వేల్ ప్రజలు భావించారన్నారు. రోడ్లు నాణ్యతగా లేవని 10 సంవత్సరాల లోపే రోడ్లు పగిలిపోయినట్లు ఆయన పేర్కొన్నారు. సిమెంటు, రాయి ఇసుకతోనే సిమెంటు రోడ్లు వేయడంతో కొంతకాలానికి పగిలిపోతున్నాయని ఇవి అధికారులకు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. గజ్వేల్ మండలంలో చాలా గ్రామాల్లో సిమెంటు రోడ్లు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ ద్వారా వేసిన రోడ్లు గుంతలు పడి ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కోట్లాది రూపాయల నిధులను అప్పటి ప్రభుత్వం విడుదల చేసి రోడ్లు వేసిందన్నారు. ఎక్కడ కూడా అధికారులు నాణ్యత ప్రమాణాలను పాటించకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ రోడ్లపై క్వాలిటీ కంట్రోల్ అధికారులు వెంటనే తనిఖీలు చేపట్టి ల్యాబ్‌కు పంపి సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ హయంలోనే అధికారులు నాణ్యతగా పని చేయలేదని, ప్రస్తుత ప్రభుత్వంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తారా లేదా అనేది చూడాలన్నారు. వెంటనే నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింది

- రైతు రుణమాఫీ తెలంగాణలో చరిత్ర
- కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసింది
- రాజీనామా మాట మారుస్తున్న హరీష్ రావు
- ఊరంతా రైతుల సంబరాలు
- సిద్దిపేట నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఆరు నెలల్లోనే తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నిలిచే విధంగా రైతు రుణమాఫీ సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టిందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చిన్నగుండవెల్లి, ఇర్కోడ్, నారాయణ రావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రుణమాఫీ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వరంగల్ గడ్డ మీద మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారన్నారు. అధికారం వచ్చిన వెంటనే మొదటి విడతగా లక్ష రుణమాఫీని చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించారన్నారు. సిద్ధిపేట హరీష్ రావు రుణమాఫీ చేస్తే అసెంబ్లీ సాక్షిగా రాజీనామా చేస్తానని చెప్పి ఇప్పుడు మాట దాటేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేసి ప్రజలకు భరోసాను కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బర్మా రామచంద్రం, కాంగ్రెస్ మండల శాఖ నాయకులు అంజిరెడ్డి, గరిపల్లి రాములు, డిసిసి ప్రధాన కార్యదర్శి రాజ్ వీర్, రాష్ట్ర ఫిషరీష్ సెక్రెటరీ బాబేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు జనార్ధన్, గ్రామ శాఖ అధ్యక్షులు పద్మా రెడ్డి, ఎల్లారెడ్డి, మదన్ రెడ్డి, నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు కరుణాకర్, బిట్ల శ్రీనివాస్, రమేష్ గౌడ్, సదాశివరెడ్డి మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ బండి శివకుమార్, రైతులు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీ వెళ్లిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

భారత కేంద్ర మంత్రిత్వ శాఖ పరిధిలోని పరిపాలన సంస్కరణలు ప్రజా ఫిర్యాదుల విభాగం భారతీయ పాలనా ప్రజా విధానం అనే అంశంపై బంగ్లాదేశ్ దేశానికి చెందిన డిప్యూటీ కమిషనర్లకు, ఆయా జిల్లాల కలెక్టర్లకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అవగాహ కల్పించారు. ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన సదస్సులో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ సుపరిపాలనపై చేపట్టిన చర్యలు గురించి పూర్తిస్థాయిలో వివరించారు. దీంతో పాటు గతంలో ఆసిఫాబాద్ కలెక్టర్‌గా పని చేసిన సమయంలో ఇన్నోవేటర్ ప్రోగ్రాంలో భాగంగా వాటి గుర్తింపుగా వచ్చిన ప్రధానమంత్రి అవార్డుకు సంబంధించిన వివరాలు కలెక్టర్లకు ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ప్రస్తుతం దేశంలో సుపరిపాలనపై చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలను పవర్ పాయింట్ ద్వారా అందరికీ తెలియజేశారు. దీనికి సంబంధించి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సుపరిపాలనపై అవగాహన కల్పించడం పట్ల ఆయా శాఖల ఉన్నతాధికారులు ఇతర దేశస్తులు ప్రజా ప్రతినిధులు తదితరులు రాహుల్ రాజ్‌ను అభినందించారు.ఈ సందర్భంగా సుపరిపాలన అనే అంశంపై శిక్షణ ఇచ్చిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు అభినందిస్తూ మెమోంటో అందించారు.

పిల్లలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలి



నవతెలంగాణ - చేర్యాల

అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తే ఆట పాటలతో పాటు విద్య అలవడుతుందని చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి లు తెలిపారు.చేర్యాల పట్టణ కేంద్రంలోని 7, 8, 9, 12 అంగన్వాడి సెంటర్లతో కలిపి శుక్రవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీ,ఎల్కేజీ, యూకేజీ లు అంగన్వాడీ కేంద్రాలలోనే పూర్తి అవుతుందని పిల్లల తల్లులకు వివరించారు.అంగన్వాడి కేంద్రాలలో మొక్కలు నాటడం, కిచెన్ గార్డెనింగ్, తాగునీటి సౌకర్యాల గూర్చి వివరించారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలు శుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం లు విజయలక్ష్మి, అమృత, అంగన్వాడి టీచర్లు ఆముదాల బాలమణి ,సుందరి రేణుక,బాలమణి హెల్పర్ రేణుక,ఆశా వర్కర్లు నాగలక్ష్మి, పద్మ,లక్ష్మి,బాలమణి,విజయ తోపాటు గర్భిణీలు,బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్‌గా కనకయ్య

బాధ్యతల స్వీకరణ

నవ తెలంగాణ- దుబ్బాక

దుబ్బాకలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా కనకయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇన్చార్జి ప్రిన్సిపాల్‌గా పనిచేసిన డీ.వెంకటరమణ స్థానంలో కనకయ్య సిరిసిల్ల నుంచి దుబ్బాకకు బదిలీపై విచ్చేశారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది నూతన ప్రిన్సిపాల్ కనకయ్యకు ఘన స్వాగతం పలికి బదిలీపై వెళ్తున్న వెంకటరమణకు వీడ్కోలు పలికారు.



అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం

నవ తెలంగాణ-రాయపోల్

ప్రభుత్వం పేద ప్రజలకు తినడానికి రేషన్ బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తే కొంతమంది అక్రమార్కులు వ్యాపారంగా మారుస్తూ విక్రయిస్తున్నారని రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాన్ని సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, రాయపోల్ పోలీసులు కలిసి పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం తెల్లవారుజామున నమ్మదగిన సమాచారం మేరకు అశోక్ లేలాండ్ వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా ఆటోడ్రైవరురె అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రాజపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన మాలోత్ భాస్కర్ చుట్టుపక్కల గ్రామాలలో రూ.15 కిలో చొప్పున కొనుగోలు చేసి చేగుంట, తూప్రాన్ ప్రాంతాలలో కోళ్ల ఫారాలలో అధిక ధరలకు విక్రయించడం జరుగుతుందన్నారు. భాస్కర్ వాహనం నుంచి 18.75 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.పేద ప్రజల గురించి ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది వారి స్వార్థం స్వలాభం గురించి ప్రజల దగ్గర తక్కువ రేటుకు కొనుగోలు చేసుకుని ఎక్కువ రేటుకు వ్యాపారస్తులకు అమ్మి డబ్బులు సంపాదిస్తున్నారని, అలాంటి వారిపై జిల్లాలో గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్రమంగా పిడిఎస్ రేషన్ బియ్యం విక్రయించడం నేరమన్నారు. కాబట్టి మాలోత్ భాస్కర్ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం రేషన్ బియ్యం కొనుగోలు చేసిన, ఇతరులకు అమ్మిన, అక్రమంగా రవాణా చేసిన, పేద ప్రజల పొట్టకొట్టి అక్రమ వ్యాపారం చేసే వారిపై



కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్న సమాచారం ఉంటే డయల్ 100, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ హెడ్ కానిస్టేబుల్ కనకయ్య, పోలీస్ సిబ్బంది, టాస్క్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత సీఎం రేవంత్‌దే

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కమలాకర్

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కమలాకర్ అన్నారు. శుక్రవారం అక్బర్పేట్ భూంపల్లి మండల పరిధిలోని పోతరెడ్డి పేట గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం చిత్రపటానికి రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్లో రైతులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తూచా తప్పకుండా నెరవేర్చిందన్నారు. రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వానికి తాము కృతజ్ఞతలు తెలుపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్



జిల్లా కార్యదర్శి నవీన్, గ్రామ అధ్యక్షులు మేదరి కిషోర్, సినియర్ నాయకులు బోయిని పరశురాములు, బండారి ఆశ, జిన్న దుబ్బయ్య, బాలగౌడ్, నర్సింలు,మైపాల్ యాదవ్,గోప రాజు, చిట్టబోయిన బాలచంద్రం, సిద్ధిరాములు, పాల్గొన్నారు.

ప్రతి కళాశాలలో మొక్కలు నాటాలి



నవతెలంగాణ- గజ్వేల్

ప్రతి కళాశాల, పాఠశాలలో మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో ఐటిఐ కళాశాలలో మొక్కలు నాటడంతో పాటు వార్డులో ఇంటింటికి తిరుగుతూ మొక్కలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి పాఠశాల, కళాశాలలో ఉన్న ఖాళీ స్థలంలో మొక్కలు నాటితే కాలుష్య నివారణకు ఎంతో ఉపయోగపడు తుందని ఆయన చెప్పారు. కళాశాలల, పాఠశాలల యజమానులు మొక్కలు నాటడంపై దృష్టి పెట్టాలన్నారు. అంతేకాకుండా వార్డులో డేడ్రై కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్, ఏఈ శ్రీధర్ రెడ్డి, శానిటర్ ఇన్స్పెక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బూరుగు అంజయ్య గౌడ్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ- కొమురవెల్లి

బతుకుతెరువు కోసం నిర్మించుకున్న కిరాణా జనరల్ స్టోర్ డబ్బాను జెసిబి తో ధ్వంసం చేసి దాదాపు 2 లక్షలకు పైగా విలువగల సామాన్లు ఫ్రిడ్జ్ తదితర వస్తువులను నష్టపరిచిన బూరుగు అంజయ్య గౌడ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు శుక్రవారం దళిత సంఘాల ప్రతినిధులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మండలంలోని పోసన్ పల్లి గ్రామ శివారులో ఎస్సీ మాల కులానికి చెందిన తుక్కోజు సులోచన భర్త సతీష్ కుమార్‌కు మొత్తం ఎకరా పందొమ్మిది గుంటల భూమి ఉందని, ఇందులో మూడు గుంటలలో సమ్మక్క సారలక్క గద్దెల నిర్మాణం జరిగిందని వారు తెలిపారు. మిగిలిన కొంత స్థలంలో జీవనోపాధి కోసం కిరాణ జనరల్ స్టోర్ డబ్బాను పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నామని బాధితులు తెలిపారు. ఈ భూమి తాతల కాలం నుంచి వారసత్వంగా వస్తున్నదని దీనికి సంబంధించిన డాక్యుమెంట్స్ అన్నీ తమ దగ్గర ఉన్నాయన్నారు ఇందులో కొంత భాగం మా పాలివారు బూరుగు అంజయ్య గౌడ్ కు అమ్మినారని అతనిది కాకుండా మాకు చెందిన జాగను కూడా కబ్జా చేయడానికి గత రెండు సంవత్సరాల నుంచి నానా ప్రయత్నాలు చేస్తూ అధికారులకు తప్పుడు ఫిర్యాదు చేస్తూ వేధిస్తున్నాడని చెప్పారు. కిరాణా షాప్ డబ్బాను తొలగించాలని అంజయ్య గౌడ్ ఫిర్యాదు



మేరకు గ్రామ కార్యదర్శి గురువారం తన డబ్బాను కూల్చివేసి అందులో ఉన్న సామాన్లను నష్టపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు భూమికి సంబంధించిన కేసు కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ తమ వైపున ఉన్నప్పటికీ కోర్టు ఆదేశాలను దిక్కరించి నష్టపరిచారని తెలిపారు. బాధితులకు అండగా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ కరికె భీమసేన, దళిత బహుజన ఫ్రాంట్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్న గారి శంకర్, జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు, రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు మండల యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు తుక్కోజి సతీష్ కుమార్, డి బి ఎఫ్ నాయకులు ఏగొండ స్వామి, మీడియా సెల్ జిల్లా కార్యదర్శి చింతల విజయ్ కుమార్, డివిజన్ కార్యదర్శి పాకనాటి భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి పాకనాటి కొండల్, మండల నాయకులు మద్దూరి కనకయ్య. ఉన్నారు.

తాళం వేసి ఉన్న పలు ఇండ్లలో చోరీ

నవతెలంగాణ- వెల్దుర్తి

మండల కేంద్రంలోని లక్ష్మమ్మ దేవాలయ పరిసరాల్లో అర్ధరాత్రి తాళం వేసి ఉన్న పలు ఇండ్ల తాళాలు పగలగొట్టి దొంగతనం చేశారని శుక్రవారం బాధితులు ఫిర్యాదు చేశారని వెల్దుర్తి ఎస్ఐ నవత గౌడ్ తెలిపారు రజియా ఇంట్లో ఏడు తులాల వెండి, రూ.4 వేలు, ఎర్రోజి నాగమణి ఇంట్లో రూ.8 వేలు, , కిష్టం గారి రాజయ్య ఇంట్లో రూ.8 వేలు చోరీకి గురి అయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. క్లూస్ టీం వేలిముద్రలు సేకరించడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవత గౌడ్ తెలిపారు.

హరీష్ రావుని విమర్శించే నైతిక హక్కు చెరుకు శ్రీనివాస్ లేదు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్ : మాజీ మంత్రి ,సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావుని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి లేదని బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ యువజన అధ్యక్షుడు పాపని సురేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని అక్బర్పేట్ భూంపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని అక్కున చేర్చుకున్న టీఆర్ఎస్ పార్టీ నీ వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారని, తాజాగా జరిగిన దుబ్బాక ఎమ్మెల్యే ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయిన శ్రీనివాస్ రెడ్డి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుపై విమర్శించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. దుబ్బాక కాంగ్రెస్ పార్టీకి నిజమైన బాధ్యులు ఎవరో తెలియక అటు శ్రావణ్ కుమార్ రెడ్డి వర్గం , ఇటు చెరుకు శ్రీనివాస్ రెడ్డి వర్గం కొట్లాడుకునే పరిస్థితి నెలకొందన్నారు.ఇక ఆపదలో ఉన్న మిగతా కార్యకర్తలకు వారేమీ చేస్తారో తెలియదన్నారు. తాజాగా రుణమాఫీ సంబరాల్లో హరీష్ రావ్ పై చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామన్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన నీరాడంబరుడు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

తనకు చేదోడు వాదోడుగా ఉన్న వ్యక్తి ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన ఉడుగుల ప్రవీణ్ అనారోగ్యంతో మృతి చెందాడు. అతని మరణ వార్త విన్న అదే గ్రామానికి చెందిన మంద నరేష్ ఏకంగా రూ.40 వేలు ఆర్థిక సహాయం అందించి, కుటుంబానికి అండగా నిలిచారు. అనారోగ్యంతో మృతి చెందిన మిత్రునికి నరేష్ యాదవ్ చేయూత అందించాడు. బ్రతికున్నంత సేపు అన్ని విషయాలు తనకు అన్నా తమ్ముళ్ల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నాడని గుర్తుకు చేసుకుం టూ కుమిలిపోయాడు. అందరితో కలిసి మెలిసి ఉండే ప్రవీణ్‌కు అప్పుడే నూరేళ్లు నిండడం బాధాకరమన్నారు.ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పెద్ద మొత్తంలో తోటి మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సాయం చేయడంలో తన ఉదార స్వభావాన్ని నరేష్ యాదవ్ చాటాడని పలువురు ప్రశంసించారు. నరేష్ లాంటి ఉదార స్వభావం ఉన్న వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని రెండో వార్డులో కౌన్సిలర్ బోసు రమాదేవి రవీందర్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణాన్ని పచ్చదనంతో చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వైస్ చైర్మన్ ఐలేని అనిత , మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, ఆర్ పి శ్రీలత ఆశాలు జాల వాని ఆశా కార్యకర్తలు మున్సిపల్ సిబ్బంది గడిపేసారయ్య మంద ప్రభాకర్ పైసా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.